జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
బుధవారం 10 డిసెంబర్ 2025
www.prajajyothinews.com

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్



- స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసు అధికారులు

-10లో..



## మా భూములు ఎలాంటి..
# కబ్జలకు గురి కాలేదు

- మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నాం
- ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలను ఖండించిన మహేశ్వరం రైతులు
- ఎమ్మార్వో అప్పల నాయుడుకు వినతి పత్రం అందజేసిన మహేశ్వరం రైతులు
- పెయ్యాల బోవయ్య, బహదూర్ గూడ శంకరయ్య, స్వర్ణగంటి సంజీవ

మహేశ్వరం డిసెంబర్ 09,(ప్రజా జ్యోతి)మా భూములు ఎలాంటి కజ్జలకు గురి కాలేదని మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని మహేశ్వరం రైతులు తెలిపారు. ఇటీవల వివిధ పత్రికలో వచ్చిన వార్తలను ఖండిస్తూ మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461 పై మేమే కబ్జాపై ఉన్నామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం రైతులు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలోని 461 లో గల సర్వే నెంబరు లో 128 ఎకరాల భూమి ఎలాంటి కబ్జాలకు గురి కాలేదు అని రైతులు తెలియజేశారు ఈనెల 6 -12 -2025 నాడు వివిధ పత్రికలలో వచ్చిన న్యూస్ తప్పుడు సమాచారమని మా భూమిపై కొందరు నాయకులు తప్పుడు సమాచారం చేస్తున్నారని ఈ పొలంలో మేమే వ్యవసాయం

వివరాల5లో..




## అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

చలికాలంలో రాజుకుంటున్న ఎన్నికల వేడి
సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో నేటి నుండి ఊపందుకోనున్న ఎన్నికల ప్రచారం

వివరాలు6లో..

## బలవంతపు ఏకగ్రీవాలు!

- ప్రజల్లో గుసగుసలు
- ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలను వేలంపాటతో తుంచేస్తున్నారు
- ఓటు హక్కును వినియోగించుకోవడం ఇలాగేనా యువతలో ఆందోళన!
- రాష్ట్ర ఎన్నికల కమిషన్ ధనవంతులపై దృష్టి పెట్టాలి !



వివరాలు6లో..

## విజయ్ దివస్ సందర్భంగా అంబేద్కర్ తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

వివరాలు7లో..



## ఏడు వారాల నగలను రూపొందించిన 'ది డైమండ్ స్టోర్ బై చందుభాయ్'



**హైదరాబాద్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** : హైదరాబాద్ కు చెందిన 'ది డైమండ్ స్టోర్ బై చందుబాయ్' సంస్థ ప్రాచీన భారత రాజరిక సంప్రదాయాల నుంచి ప్రేరణ పొందిన అదుతేమైన వారసత్వ వధువుల నగల సమాహారాన్ని ఆవిష్కరించిందని ఈ ఏడువారాల నగల రూపకర్త, సంస్థ యజమాని కొట్టి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ 22 వేలకుపైగా సహజ వజ్రాలు, శుద్ధమైన నవరత్నాలతో చారిత్రక 'ఏడు వారాల నగల' సంప్రదాయానికి ఆధునిక రూపుని చ్చినట్లు తెలిపారు. ఆధునిక వధువుకు అనుగుణంగా ఈ రూపకల్పనను కొత్తగా ఆవిష్కరించినట్లు తెలిపారు. ఈ ఏడు భాగాలను విడివిడిగా ఆభరణాలుగా ధరించడంతో పాటు అన్నింటినీ కలిపి ఒక ప్రతిషా'త్మక ఆభరణంగా కూడా వేసుకోవచ్చని వెల్లడించారు.

## వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమం



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 09 (ప్రజాజ్యో)**:రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో, సుభిక్షంగా ఉండాలి...బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. మియాపూర్ డివిజన్,స్టాలిన్ నగర్ కాలనీలో వైభవంగా రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో కాలనీ వాసుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై,ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొన్న బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలి కోరుకున్నానన్నారు, మన తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను రేపటి తరానికి తెలియజేస్తూ ప్రతి కార్యక్రమం నిర్వహించడం చాలా అభినందనీయమన్నారు, కల్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు, కాలనీవాసులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు,ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రభాకర్,రమేష్, ముకేష్, శంకర్,దత్తపాణి,చంద్రమోహన్ రెడ్డి, సీనియర్ నాయకులు గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్,నవీన్ యాదవ్,రాము,హరి మొదలగు వారు పాల్గొన్నారు.

## తొమ్మిదో తరగతి విద్యార్థినిచే అష్టావధానం

### -తెలుగు, సంస్కృత సాహిత్య వారసత్వానికి చారిత్రాత్మక ఘట్టం



**హైదరాబాద్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** : భారతీయ 'సాహిత్య-సాంస్కృతిక' సంప్రదాయంలో విశిష్ట ఘట్టంగా హైదరాబాద్ లోని ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ కు చెందిన 9వ తరగతి విద్యార్థిని అహలా అయ్యల సోమయాజు అష్టావధానం ప్రదర్శించింది. 14 ఏళ్ల వయసులో అష్టావధానం ప్రదర్శించడం అత్యంత అరుదైన సాధన, వెంకటాద్రి అవధాని, వడ్డిపర్తి పద్మాకర, మేదాసాని మోహన్ వంటి మహానుభావులు మాత్రమే ఈ ఘనతను సాధించారు. శాంతా బయోటెక్ వరప్రసాద్ రెడ్డి, ఎల్చూరి మురళీధర్ రావు, రేవూరి ఆనంత పద్మనాభం, తనికెళ్ళ భరణి, దర్శనం శర్మ, యోగి చెంబోలు, ఫ్యూచర్ కిడ్స్ స్కూల్ వ్యవస్థాపకురాలు, ప్రిన్సిపాల్ శైలజా రావు, కాంచి పీఠం హనుమంతరావు, డీ.ఆర్.డీ.వో రిటైర్డ్ సైంటిస్ట్ చామర్తి శ్రీనివాస్, రచయిత్రి వెల్చూరి సుజాత, త్రిభాషా మహాసహస్రావధాని బ్రహ్మశ్రీ వడ్డిపర్తి పద్మాకర్, విద్యారణ్యం వేద పాఠశాల వ్యవస్థాపకులు మడుగుల శశిభూషణ సోమయాజి హాజరై ఆశీర్వదించారు.

# లబ్ధిదారులకు రెండు లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో కెకెఎం ట్రస్ట్ చైర్మన్, కాంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన చాకిలం పద్మావతి, బండారి దేవి, చింత ప్రకాశ్, నారెండ్ల ప్రకాష్ గౌడ్ గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద రెండు లక్షల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు..అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు..ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అలాగే మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ప్రత్యేక కృషితో నియోజకవర్గంలో ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుంన్నారని కొనియాడారు ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి,ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా



ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఖాజా, రాజి రెడ్డి, సంతోష్, ప్రశాంత్ గౌడ్, కూన రాఘవేందర్ గౌడ్, పద్మ, కరుణ మరియు లబ్ధిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో జాప్యం చేస్తే...

### జనవరిలో రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర

### -టీడబ్ల్యూజేఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు మామిడి సోమయ్య

### -ఘనంగా టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా మహాసభ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9(ప్రజా జ్యోతి)** జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్)వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనింగ్ కమిటీ కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టుల కనీస సమస్యలను ఈ నెలాఖరుగా పరిష్కరించకపోతే జనవరిలో "రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల జనచైతన్య యాత్ర" నిర్వహించి, వందలాది మందితో ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.మంగళవారం కుత్బుల్లాపూర్ మండలంలోని సూరారం అంబేద్కర్ భవన్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మూడవ మహాసభ ఘంనంగా జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ తన్నీరు శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జర్నలిస్టుల హక్కుల సాధనే ధ్యేయంగా ఏర్పడిన టీడబ్ల్యూజేఎఫ్ ఏ ఒక్క వ్యక్తికి సంబంధించినది కాదనీ,ఏ ఒక్క రాజకీయ పార్టీకి,పత్రికకు అనుబంధం కాదని స్పష్టం చేశారు. ఫెడరఫషన్ లో జర్నలిస్టులందరికీ సమాన హక్కులు, బాధ్యతలున్నాయని చెప్పారు. ఈమధ్య కొంతమంది స్వార్థపరులు సంఘాన్ని విఛిన్నం చేయడానికి కుట్రలు పన్నుతున్నారని, సంఘం మనుగడకే ప్రశ్నార్థకంగా మారుతున్నారని ఆయన ధ్వజమెత్తారు. అలాంటి వ్యక్తుల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఉన్న సంఘాల్లో ఒక సంఘం బిఆర్ఎస్ ప్రభుత్వానికి వత్తాసు పలికి అభాసుపాలైందని, మరో సంఘంఅధికార పక్షాన నిలబడి అభాసు పాలవుతుందని, జర్నలిస్టుల పట్ల వారి సమస్యల పట్ల చిత్తశుద్ధితో కూడిన నిబద్ధతతో పనిచేసే ఏకైక సంఘం ఫెడరేషన్ అని అన్నారు. రాష్ట్రంలో నెంబర్ సంఘంగా ఎదుగుతున్న తరుణంలో కొందరు స్వార్థ పరులు సంఘాన్ని విఛిన్నం చేయడానికి కుట్ర పన్నారని, ఆ కుట్రలో భాగంగానే బసవపున్నయ్య అనే వ్యక్తి సంఘాన్ని అప్రతిష్ట పాలు చేస్తున్నాడని మామిడి సోమయ్య మండిపడ్డారు. జర్నలిస్టుల జీవితాలను తాకట్టు పెట్టే విధంగా ఆయన వ్యవహార శైలి ఉందని ఆరోపించారు. ఎదుగుతున్న సంఘాన్ని తన చేష్టలతో వెనుక్కి నెట్టి సంఘం పరువు తీశాడని అన్నారు. ఫెడరేషన్ ఎంతోమంది జర్నలిస్టుల త్యాగాల ఫలితంగా ఏర్పడిందని,ఈనాడు ఒక మంచి సంఘంగా గుర్తింపు పొంది జర్నలిస్టుల సమస్యల పట్ల పోరాటం చేస్తూ, జర్నలిస్టుల పక్షాన పోరాడే ఏకైక సంఘంగా గుర్తింపు తెచ్చుకుందని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, కేంద్రం పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రైల్వే రాయితీ పాసులను జర్నలిస్టులకు తిరిగి ఇవ్వాలని కోరారు. ఫెడరేషన్ కో- కన్వీనర్ వల్లాల జగన్ మాట్లాడుతూ, జర్నలిస్టులకు రక్షణ చట్టం తక్షణం అమలు చేయాలన్నారు. మరో కో- కన్వీనర్ ఆర్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి తక్షణ కార్యాచరణ ప్రకటించాలని నేషనల్ కౌన్సిల్ మెంబర్ రమాదేవి డిమాండ్ చేశారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం తాను సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ మహాసభలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు జెమినీ నాగరాజు గౌడ్, జగదీశ్వర్ గుప్తా, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, వర్కింగ్ ప్రసిడెంట్ శివ,మాజీ సర్పంచ్ కావలి గణేష్, తదితరులు పాల్గొన్నారు.టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యవర్గంటీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా మహాసభలో జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడుగా కట్టెల మల్లేశం, ఉపాధ్యక్షులుగా కావలి మోహన్,మనం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శిగా గడ్డమీది అశోక్, సహాయ కార్యదర్శులుగా శంకర్, సంతోష్ రెడ్డి, పర్వేజ్ అహ్మద్, సంయుక్త కార్యదర్శులుగా రమేష్, చిన్నబాబు,కోశాధికారిగా అమరేందర్ గౌడ్, జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్ గా బాల్ రాజ్ పటేల్,కార్యవర్గ సభ్యులుగా లింగారెడ్డి, సౌభాగ్య, రాజు, కొండల్ రెడ్డి, చైతన్య, రమేష్ తదితరులు ఎన్నికయ్యారు. నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా ఎంపల్లి పద్మారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా తన్నీరు శ్రీనివాస్, బెలిదె అశోక్, యావపురం రవి ఎన్నికయ్యారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో గౌరవనీయులు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనల మేరకు కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి ఘనంగా పూలమాలలు వేసి పాలాభిషేకం చేసిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబండ వర్గాల పోరాటం అమరులు త్యాగం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షతో ఢిల్లీ పీఠం వణికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించి నేటికి 16 ఏళ్లు అయినా సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రథసారథి కేసీఆర్ 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేసి తెలంగాణ ప్రకటన వెలువడేలా చేసిన చారిత్రక రోజు ఈరోజు సందర్భంగా ఘనంగా విజయ్ దివాస్ కార్యక్రమం జరుపుకున్నట్లు బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# కవిత మీరు చెల్లని రూపాయి.....మీరా అత్యధిక మెజారిటీతో గెలిచిన మా ఎమ్మెల్యే అనేది : బిఆర్ఎస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ లో పర్యటించిన కల్వకుంట్ల కవిత కుత్బుల్లాపూర్ పై కనీస అవగాహన లేకుండా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు పత్రికా ప్రకటన ద్వారా కల్వకుంట్ల కవిత పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...బిఆర్ఎస్ పార్టీకి నీవు శని లాగా దాపురించావు. 2014 లో ఎంపీ గా గెలిచిన నీవు, 2019 లో నిజామాబాద్ లో ఓడిపోయి చెల్లని రూపాయిగా మిగిలిపోయావు. అయినా పెద్దలు కేసీఆర్ ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చారు. అయినా మేము తెలంగాణ జాతిపిత కేసీఆర్ బిడ్డగా మిమ్మల్ని గౌరవించాం. గత 10 సంవత్సరాలుగా కెసిఆర్ దేశానికి ఆదర్శంగా తెలంగాణ తీర్చిదిద్దిన విషయం గుర్తుకు లేదా...? జనం బాటలో జనం లేక విలవిలలాడుతూ మతిభ్రమించి తిరుగుతున్నావు. పెరికచెరువు పై నీవు చేసిన వ్యాఖ్యలు పూర్తి అవాస్తవం. ఒక జిల్లా మంత్రి లాగా తిరుగుతున్న నీవు ఎవరి పక్షాన పని చేస్తున్నావనేది ప్రజలకు అర్థమవుతూనే ఉంది..? రేవంత్ రెడ్డి బంధువు బి. ఎన్. రెడ్డి తో నీ భర్త అనిల్ 2500 కోట్ల స్కామ్ చేసింది గుర్తుకు వస్తలేదా...? లిక్కర్ స్కామ్ లో దొరికి తెలంగాణ మహిళలను కూడా అవమాన పరిచావు..? క్యూ న్యూస్ ఆఫీసు పై దాడులు చేస్తే ఇప్పటి వరకు నీపై చర్యలు లేవు. రాజీనామా చేసి నాలుగు నెలలైనా మీ ఎమ్మెల్సీ పదవిని ఎందుకు ఆమోదించలేదు. ఇంకోసారి ఇలాగే మాట్లాడితే కెసిఆర్ కూతురు అని కూడా చూడండి. సీఎం రేవంత్ రెడ్డినా...? కవితనా...? ఆయన మాట్లాడిందే, ఈమె మాట్లాడుతుంది..., గతంలో కుత్బుల్లాపూర్ పర్యటనకు వచ్చిన నీవు కేంద్రంతో కొట్లాడయినా జగద్గిరిగుట్టలో బస్సు డిపో కట్టిస్తా అన్నావ్...? ఏమైంది నీ మాట...? అడికోర్ పెట్టుబడుల పై మాట్లాడండి. రేవంత్ రెడ్డి, మీరు డైరెక్టర్లుగా ఉన్న ఈ కంపెనీలో పెట్టుబడుల పై ముందు మాట్లాడండి. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 300 డివిజన్లలో పోటీ చేసి 200 కు పైగా మళ్లీ గ్రేటర్ ఇలాకాలో జెండా ఎగరవేస్తాం. కెసిఆర్ నాయకత్వంలో మళ్లీ అధికారంలోకి వస్తాం. ఈ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పోలే శ్రీకాంత్, పుప్పాల భాస్కర్, నాయకులు కస్తూరి బాల్ రాజ్, తెలంగాణ సాయి, ఇస్మాయిల్, శివా నాయక్, మహిళా నాయకురాలు అర్పితా ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి శ్రీ సోనియా గాంధీ జన్మదిన వేడుకలు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సహకారం చేసిన ఏఐసీసీ అగ్రనేత శ్రీమతి శ్రీ సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు మరియు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం హన్మంతన్న మాట్లాడుతు ...... తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో శ్రీమతి సోనియా గాంధీ పాత్ర అపారమని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ఎన్నో ఒడిదుడుకులు వచ్చినప్పటికీ, ప్రజల మనసును గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన మహనీయ నాయకత్వం సోనియా గారిదేనని ఆయన అన్నారు. కాంగ్రెసు పార్టీ ఎప్పుడూ ప్రజల కోసం పనిచేసిందని, భవిష్యత్తులో కూడా ప్రజల సమస్యల పరిష్కారానికే అత్యంత ప్రాధాన్యం ఇవ్వబోతున్నామని హన్మంతన్న తెలిపారు. నాయకులు మరియు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ బలాన్ని ప్రజల మధ్యకు తీసుకెళ్లి, తెలంగాణ అభివృద్ధి పథంలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సోనియా గాంధీ ఆయురారోగ్యాలు కలగాలని, ఇంకా ప్రజాసేవలో మరెన్నో అడుగులు ముందుకు వేయాలని కోరుతూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రావణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ టి . లక్ష్మ రెడ్డి, ఎన్ . ఎమ్ సి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, మాజీసర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, ఆలేటి శ్రీనివాస్ రావు, ప్రకాష్, 132 అధ్యక్షులు బేకు శ్రీనివాస్, రంగయ్య, సయెద్ రఫాత్, హరియా నాయక్, మధుసూదన్ రెడ్డి, వీరబాబు, అజమ్, రాష్ట్ర మహిళా జనరల్ సెక్రటరీ రఫియా బేగమ్, అచ్చమ్మ, లలిత మరియు మైనారిటీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ

**-హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ విశేష కృషి చేస్తున్నారు**

**-టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** ఏఐసిసి అగ్ర నాయకురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలు కూకట్ పల్లి నియోజకవర్గంలో మంగళవారం పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గం పార్టీ కార్యాలయం హేమదుర్గ భవన్ లో టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గం కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆధ్వర్యంలో భారీగా హాజరైన కాంగ్రెస్ కార్యకర్తల ఆనందోత్సాహాల మధ్య గొప్పగా జరిగాయి. బండి రమేష్ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సోనియా గాంధీ గొప్ప మానవతా మూర్తి అని తెలంగాణ ఇవ్వడం వల్ల పార్టీ ప్రయోజనాలకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని తెలిసినా ఇక్కడ ప్రజల మనోభావాలను గౌరవించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి సోనియా గాంధీ గొప్ప త్యాగం చేసిందని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే తమ పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తానని కెసిఆర్ సోనియా అమ్మను నమ్మించి మోసం చేశారని రమేష్ ధ్వజమెత్తారు. డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ అన్ని రంగాల్లో సర్వతోముఖాభివ ృద్ధిని సాధిస్తుందన్నారు. గత పాలకుల కారణంగా సంపన్నమైన రాష్ట్రం అప్పుల పాలైన వాటిని తీపిస్తూ ఎన్నికల హామీలను రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్ ను ప్రపంచ పటంలో సగర్వంగా నిలబెట్టేందుకు రేవంత్ విశేష కృషి చేస్తున్నారని రమేష్ కితాబునిచ్చారు. విద్య వైద్యరంగంలో పేద ప్రజలకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరేలా రేవంత్ రెడ్డి చర్యలు తీసుకున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ , డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కత్తెర గుర్తుకు ఓటేసి.. ఆశీర్వదించండి

**-గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

**-దేవరంపల్లి సర్పంచ్ అభ్యర్థి ఎల్గారి అరుణ మహిపాల్ రెడ్డి**



**చేవెళ్ల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** దేవరంపల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని దేవరంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎల్గారి అరుణ మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఇంటింటికి వెల్లి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి కృషి చేసి గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజాసేవే ధ్యేయంగా గ్రామ అభివృద్ధి లక్ష్యంగా సర్పంచిగా పోటీ చేస్తున్నానని అన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని సర్పంచ్ గా ఆశీర్వదించాలన్నారు. గ్రామంలో మౌలిక వసతులకల్పనకు కృషి చేస్తానన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. మీలో ఒకడిగా మీకు సేవ చేసి అవకాశం కల్పించాలని కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను ఎల్గారి అరుణ మహిపాల్ రెడ్డి ప్రజలను కోరారు.

# బేసిక్ మౌంటెనీరింగ్ కోర్సును విజయవంతంగా పూర్తి చేసిన హర్షవర్ధన్



**కూకట్ పల్లి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** బి ఎన్ ఎస్సీసీ, 10/2 కంపెనీ, వివేకానంద డిగ్రీ కాలేజీకి చెందిన హర్ష వర్ధన్ నవంబర్ 2 నుండి డిసెంబర్ 5 వరకు నిర్వహించి న బీఎంసీ (బేసిక్ మౌనంటైనీరింగ్ కోర్స్) ను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ శిబిరం సిక్కింలోని ఇండియన్ హిమాయన్ సెంటర్ ఫర్ అడవెంచర్, ఈ సి ఓ టూరిజం (ఐ హెచ్ సి ఏ ఈ ) లో జరిగింది. ఈ కోర్స్‌లో భాగంగా హర్ష వర్ధన్ పర్వతారోహణలో అవసరమైన అనేక సాంకేతికతలను నేర్చుకున్నారు. ముఖ్యంగా ట్రెక్కింగ్, జుమరింగ్, రాపెల్లింగ్, డిసెండింగ్, స్నో వాక్, ఐస్ ఆక్స్ వినియోగం, ఐస్ వాల్ వాక్, రోప్ ఫిక్సింగ్ వంటి పద్ధతులపై ప్రత్యేక శిక్షణ పొందారు. అదేవిధంగా అత్యంత కీలకమైన సెల్ఫ్- అరెస్ట్ టెక్నిక్యూస్ నేర్చుకొని ప్రాక్టికల్‌గా అభ్యాసం చేశారు. శిక్షణ సమయం లో 5,200 మీటర్ల ఎత్తును విజయవంతంగా అధిరోహించడం ఆయన కోర్సులో విశిష్టఘట్టం గా నిలిచింది. భవిష్యత్తులో మరిన్ని శిఖరాలను అధిరోహించాలని, పర్వతారో హణ రంగంలో ముందుకు సాగాలని హర్ష వర్ధన్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

# అయ్యప్పస్వామి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

**మూసాపేట్ డివిజన్ వాజీ కార్పొరేటర్ తూమ్ శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** అయ్యప్ప స్వామి కృటప వల్ల ప్రజల ందరూ సుఖ సం తోషాలతో ఉండాలని మూ సాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూ మ్ శ్రావణ్ కుమార్ అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట్ డివిజన్ జనతా నగర్ శ్రీ అ య్యప్ప స్వామి దేవాలయంలో బల్ల నారాయణ గురుస్వామి నిర్వహి చిన పడి పూజా మహోత్సవానికి మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గరిగె తుకారాం, సభాపతి పవన్ శర్మ, నరేష్, లక్ష్మీ నారాయణ, గురువయ్య ,వెంకట్ సాగర్,సాయి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణను సాధించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుంది ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్



**బాలానగర్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్రాన్ని సాధించేందుకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అన్నారు. దీక్షా విజయ్ దివాస్ సందరరేగా మంగళవారం ఫతేనగర్ డివిజన్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి సతీష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి పూలమాలలు వేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందరరేగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఆనాడు చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ తెలంగాణను సాధించారు కాబట్టే ఈరోజు తెలంగాణ సస్యశ్యామలమై ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని అన్నారు. రానున్న కాలంలో కూడా కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి గా చేసుకొని తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బిక్షపతి, కన్నయ్య, కులాల రాము, ఉమావతి, అఫ్జల్, కుమారి, శౌకత్, బసవరాజు, కరా?కర్, బాగయ్య, సురేంద్ర నాయుడు, శేఖర్, రామ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**-చాకలి గూడెం వెంకటేష్**

**-పుట్టినరోజున పాఠశాలకు వాటర్ డిపెన్సర్ అందజేసిన వెంకటేష్**



**చేవెళ్ల డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని చాకలి గూడెం వెంకటేష్ అన్నారు. పామేన వార్డుకు చెందిన చాకలి గూడెం వెంకటేష్ తన పుట్టినరోజు సందరరేగా గ్రామంలో ప్రభుత్వ పాఠశాలకు వాటర్ డిపెన్సర్ అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. వాటర్ డిపెన్సర్ అందజేసిన వెంకటేష్ ను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు విక్టోరియా దేవ దీవెన కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర గోపాల్ బక్క విజయ్ పూడూరు గణేష్ నర్సింలు శ్రీకాంత్ కృష? శ్రీకాంత్ చాకలి గూడెం రామకృష? తోలుకట్ట మహేందర్ రెడ్డి నాగేష్ నర్సింలు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మధు యాష్కి గౌడ్

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)** కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా



గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ పార్లమెంటు సభ్యులు మధు యాష్కి గౌడ్ ఆమెను మర్యాదపూర్వకంగా కలుసుకొని జ్ఞాపికను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.సోనియాగాంధీ జన్మదినం కాంగ్రెస్ పార్టీ నాయకులు,పార్టీ శ్రేణులకు పండుగ రోజు అని మధు యాష్ కి గౌడ్ అభివరి?ంచారు.

# పెట్టుబడులకు హైదరాబాద్ బెస్ట్ డెస్టినేషన్ సీఎం రేవంత్ రెడ్డి కృషి భవిష్యత్తరాలకు భరోసా

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుచూపు గల నాయకత్వంలో తెలంగాణ తన సాహసోపేతమైన, భవిష్యత్ దృక్పథాన్ని జీవం పోస్తోంది పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా.సత్యం శ్రీరంగం



**కూకట్ పల్లి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మీర్ఖాన్పేట్లోని భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిశాఖ మంత్రి జూపల్లి కృషా?రావు, హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ తో కలిసి పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి, తెలంగాణ నేరేడ్కో ఉపాధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ, తెలంగాణ రైజింగ్ విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరించే లక్ష్యంగా నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు అత్యుత్తమ స్థాయిలో ఏర్పాట్లు చేసారన్నారు. 2047 నాటికి %వి%3 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థను సాధించడానికి ధైర్యమైన మౌలిక సదుపాయాల విస్తరణ, స్పష్టమైన రోడ్ మ్యాప్తో తెలంగాణ కొత్త వృద్ధి దశలోకి ప్రవేశిస్తోంది అన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండు రోజులకు కలిపి 5,39,495 లక్షల కోట్లు పెట్టుబడులు, డీప్ టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పెట్టుబడులు, రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగాల కల్పనకు ఈ పెట్టుబడులు దోహదం చేస్తాయి అన్నారు. పాలనా విధానాల్లో స్పష్టత, అభివృద్ధి ప్రణాళికలో వేగం, భవిష్యత్తు విషయంలో ఆశావాహ దృక్పథంతో తెలంగాణ పరుగులు తీస్తుందని చెప్పడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ పెద్ద ఎత్తున నిర్వహిస్తుందన్నారు. ప్రస్తుతం తెలంగాణ ఎకానమీ 185 బిలియన్ డాలర్లుగా ఉంది. రాబోయే 22 ఏళ్లలో ఈ ఎకానమీని 3 ట్రిలియన్ డాలర్లకు పెంచడమే మా లక్ష్యం అని అన్నారు. ఉద్యోగిత, ఉపాధికల్పన, ఆర్థికాభివృద్ధి సాధనే రేవంత్ పాలనా ప్రధాన లక్ష్యంగా సాగుతుంది అన్నారు. తెలంగాణ విజన్ విశ్వవ్యాప్తంగా విస్తరింపచేసి పెట్టుబడులను, పరిశ్రమలను ఆహ్వానించి రాష్టాన్ని అన్ని రంగాల్లో బలోపేతం చేసే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. సబ్బండ వర్గాలు బలమైన ఆశయాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రానికి ప్రపంచ పటంలో ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ‘ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 ’ను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది అన్నారు. దేశంలో అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రస్థానంలో నిలపడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర ప్రగతికి ప్రత్యేక ప్రణాళికలు రచిస్తూ తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర?యాలతో ‘ తెలంగాణ రైజింగ్ 2047 ’ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.

# కేంద్రం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి

### బిజెపి బలపరిచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించండి -రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి నర్కుడ, ముచ్చింతల్, మదన్ పల్లి, కవ్వగూడ, సుల్తాన్ పల్లి, నానాజీపూర్ రామంజపూర్ లో బిజెపి అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం





**రాజేంద్రనగర్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** కేంద్ర ప్రభుత్వం నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా నర్కుడ, ముచ్చింతల్, మదన్ పల్లి,కవ్వగూడ,సుల్తాన్ పల్లి, నానాజీపూర్ రామంజపూర్ గ్రామాలలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుక్క వేణుగోపాల్ ఎన్నికల ప్రచారం నిర్వహించినారు. ఈ సందరరేగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం పథకాలలో భాగంగా గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. పేదలకు అందిస్తున్న బియ్యం, ఇండ్లు, గ్రామంలో నిర్మించిన స్మశానవాటికలు వాటర్ ట్యాంకులు పల్లె ప్రకృతి వనాలు అన్ని కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించినవే అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధుల వల్లే గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లి వివరించాలన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధిని గాలికి వదిలేసింది అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా గ్రామంలో ఎక్కడ కొత్తగా రోడ్డు వేసింది లేదన్నారు. ప్రజలందరూ గమనించి బిజెపి మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం

**- బిఆర్ఎస్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ఆవిరాపేనికి కారకుడైన తెలంగాణ ఉద్యమ యోధుడు, తెలంగాణ జాతిపిత కెసిఆర్ ఉద్యమ ఫలితంగా బంగారు తెలంగాణకు ఊపిరి పోసిన దీక్ష విజయ్ దివస్ సందర్భంగా మంగళవారం నాడు చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో చైతన్యపురి మాజీ కార్పొరేటర్ విట్టల్ రెడ్డి ఆఫీస్ దగ్గర చైతన్యపురి బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమకారులతో కలిసి కెసిఆర్ చిత్రపటానికి, తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ



## గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండి

**-కత్తెర గుర్తుకు ఓటు వేసి కొర్ర నీలను గెలిపించండి**
**-మదన్ పల్లి కొత్త తండా మాజీ సర్పంచ్ కొర్ర దేవనాయక్**
**-మదన్‌పల్లి పాత తండాలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటి ప్రచారం**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి పట్టం కట్టండని మదన్ పల్లి కొత్త తండా మాజీ సర్పంచ్ కొర్ర దేవనాయక్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా మంగళవారం మదనపల్లి సర్పంచ్ అభ్యర్థి కుర్ర నీల దేవానాయక్ కు మద్దతుగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి పాత తండాలో భారీ ర్యాలీ నిర్వహిస్తూ ఇంటింటికి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను మాజీ సర్పంచ్ కొర్ర దేవనాయక్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ ప్రజల మద్దతుతో మరోసారి సర్పంచిగా గెలవడం ఖాయమన్నారు. గత ఐదేళ్లు సర్పంచ్ గా ఉండి మదనపల్లి కొత్త తండా గ్రామ ని అన్ని విధాల ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సమస్య లేకుండా పైపులైన్లు వేయడం, స్మశాన వాటిక నిర్మాణం, పాఠశాల అదనపు తరగతుల నిర్మాణాలు చేయడం జరిగిందన్నారు. మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా తన భార్య కొర్ర నీల ఎన్నికల బరిలో నిలిచారని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపిస్తే సేవాలాల్ టెంపుల్ నిర్మాణానికి 1,10,000 ఇస్తానని, మహిళ సంగం ద్వాక్రవారం నిర్మిస్తాను అంతే కాకుండా ఆడపిల్లల పెండ్లిలకు పుస్తె మెటల్ అందిస్తానన్నారు. గ్రామంలో ఎవరైనా మృతి చెందితే 25 వేల రూపాయలు అందిస్తూ, గ్రామానికి వెల్కం కమాన్ నిర్మిస్తానన్నారు. గ్రామంలో పెండింగ్లో ఉన్న అండర్గ్రౌండ్ డ్రైనేజీ సిసి రోడ్లు పూర్తి చేస్తానని తెలిపారు. మరోసారి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని మండలంలోని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానన్నారు.

## అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

**కేక్ కట్ చేస్తున్న టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి**



**బోయినపల్లి, డిసెంబర్ 9 (ప్రజాజ్యోతి):** ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను ఓల్డ్ బోయినపల్లి డివిజన్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. హస్మత్పేట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి పాల్గొన్నారు. యాదగిరి సోనియా గాంధీ జన్మదిన కేక్‌ను కట్ చేసి మహిళలకు స్వయంగా కేక్ తినిపించారు. అనంతరం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వీట్లు, కేక్‌లు అందజేశారు. మహిళలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దండుగుల యాదగిరి మాట్లాడుతూ సోనియా గాంధీ గొప్ప మానవతామూర్తి, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన మహనీయురాలని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే పార్టీ విలీనం చేస్తామని చెప్పి కెసిఆర్ సోనియా గాంధీని మోసం చేశాడని విమర్శించారు. డైనమిక్ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు కనకరాజు యాదవ్, సందీప్, పాయినా, అర్షద్, ముస్తాఫ్ అలీ, అర్జున్, రాజు, అరవింద్, వెంకటేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



# తంగడపల్లి మడికట్టు అభివృద్దే లక్ష్యం

**-మీ బిడ్డగా దీవించి ఆశీర్వదించండి**
**-ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించండి**
**-తంగడపల్లి సర్పంచ్ అభ్యర్థి ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి**





**చేవెళ్ల డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** తంగడపల్లి మడికట్టు గ్రామ అభివృద్దే లక్ష్యంగా సర్పంచిగా పోటీ చేస్తున్నానని తంగడపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి అన్నారు. తంగడపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. సర్పంచ్ అభ్యర్థి శ్రీకాంత్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఉంగరం గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ.. మీ బిడ్డగా గ్రామానికి సేవ చేసే అవకాశం ఇవ్వాలని ఒక్కసారి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానన్నారు. సర్పంచిగా గెలిపిస్తే గ్రామంలో పేద మధ్యతరగతి కుటుంబాల ఇంటి టాక్స్ ను పూర్తిగా మాఫీ చేయడానికి కృషి చేస్తానన్నారు. అలాగే గ్రామంలో నీటి సమస్య కొరకు ఉచిత వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేస్తానని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు పూర్తి విద్యా సహాయం ఉచిత యూనిఫాం నోట్ బుక్స్ అందజేస్తానన్నారు. గ్రామంలో పేద కుటుంబాలలో ఆడపిల్ల పుడితే 11 వేలు అందజేస్తానని, అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేస్తానని, ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందేలా బ్యాంకు శాఖ రప్పించేందుకు కృషి చేస్తానని, తంగడ పల్లి మడికట్టు ప్రధాన చౌరస్తాలో విద్య ఆన్లైన్ సేవలు ఉద్యోగాల కోసం ఉచిత వైఫై సౌకర్యం కల్పిస్తానన్నారు. గ్రామ ప్రజలు నన్ను నమ్మండి అని గెలిపిస్తే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని ఒక్కసారి అవకాశం కల్పించి ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# గ్రామ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తా

**కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండి**
**-రామంజపూర్ సర్పంచ్ అభ్యర్థి లావణ్య మూడవత్**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని రామంజపూర్ సర్పంచ్ అభ్యర్థి లావణ్య మూడవత్ అన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మంగళవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం రామంజపూర్ గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన కావేలిగూడలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, మాధవరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను సర్పంచ్ అభ్యర్థి లావణ్య మూడవత్ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అన్ని అభివృద్ధి చేయడానికి తను అహర్నిశలు కృషి చేస్తానని ఒకసారి అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అన్నారు. గ్రామంలోని పెద్దలు మహిళలు యువకులు పార్టీలకు అతీతంగా అందరి మద్దతు తనకు ఉందని భారీ మెజార్టీతో గెలవడం ఖాయం అన్నారు. గెలిచిన వెంటనే గ్రామంలో మొదట సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వీధి దీపాలు, ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించే కార్యక్రమాన్ని మొదలుపెడతామన్నారు. ప్రతి ఒక్కరూ ఆదరించి సర్పంచ్ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు ఎలాంటి కజ్జలకు గురి కాలేదు

**- మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నాం**
**- ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలను ఖండించిన మహేశ్వరం రైతులు**
**- ఎమ్మార్వో అప్పల నాయుడుకు వినతి పత్రం అందజేసిన మహేశ్వరం రైతులు**
**- పెయ్యాల బోవయ్య. బహదూర్ గూడ శంకరయ్య. స్వర్ణగంటి సంజీవ**



**మహేశ్వరం డిసెంబర్ 09,(ప్రజా జ్యోతి)**మా భూములు ఎలాంటి కజ్జలకు గురి కాలేదని మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని మహేశ్వరం రైతులు తెలిపారు. ఇటీవల వివిధ పత్రికలో వచ్చిన వార్తలను ఖండిస్తూ మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461 పై మేమే కబ్జాపై ఉన్నామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం రైతులు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలోని 461 లో గల సర్వే నెంబరు లో 128 ఎకరాల భూమి ఎలాంటి కబ్జాలకు గురి కాలేదు అని రైతులు తెలియజేశారు ఈనెల 6-12-2025 నాడు వివిధ పత్రికలలో వచ్చిన న్యూస్ తప్పుడు సమాచారమని మా భూమిపై కొందరు నాయకులు తప్పుడు సమాచారం చేస్తున్నారని ఈ పొలంలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని తెలిపారు ఎక్స్ సర్వీస్ మెన్ భూములు వారికి ఉన్నవి రైతుల భూములు రైతులకు ఉన్నయని మా భూములు ఎలాంటి కబ్జాలకు గురి కాలేదని ఇప్పుడు జరుగుతున్న రాజకీయాలకు కోసమే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సందర్భంగా రాజకీయం చేయాలని కొందరు కావాలని కుట్ర చేశారని భూములు అమ్మ లేదు కొనలేదు మా భూములు మా వద్దనే ఉన్నాయని మేము వ్యవసాయం చేసుకుంటున్నామని రైతులు తెలిపారు. మరోసారి ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశామని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు. పెయ్యాల బోవయ్య. బహదూర్ గూడ శంకరయ్య. స్వర్ణ గంటి సంజీవ. పెయ్యాల చెన్నయ్య. పెయ్యాల బాలయ్య. దానప్ప గారి కృష్ణ. దానప్ప గారి ఈశ్వరమ్మ కొంగ రామచంద్రయ్య. బహదూర్ గూడ పోచమ్మ. పెయ్యాల దాసు. పెయ్యాల కొమురయ్య. తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా విజయ్ దీక్ష దివాస్

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9వ తేదీని 'విజయ్ దివాస్'గా ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని చంపాపేట డివిజన్ భారస పార్టీ యువ నాయకులు గండికోట శ్రీనాద్ అన్నారు. ఈ రోజు వారి ఆదర్శ నాయకుడు కే.సీ.ఆర్ గారి సేవా స్ఫూర్తిని అనుసరించి, చంపాపేట రెడ్డి కాలనీ నందు ఉన్న దివ్యాంగుల కేంద్రంలో దివ్యాంగులకు పండ్లు మరియు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్ 9 చరిత్రలో నిలిచిపోయే రోజని అన్నారు. కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిన రోజే డిసెంబర్ 9 అని గుర్తుచేశారు. నవంబర్ 29న 'దీక్షా దివాస్'ను విజయవంతం చేసినట్లే, కేసీఆర్ 11 రోజుల దీక్ష ఫలించిన డిసెంబర్ 9ని విజయం సాధించిన రోజుగా 'విజయ్ దివాస్' పేరుతో పండుగలా జరుపుకుంటున్నాము అని అన్నారు. డిసెంబర్ 9 రోజే 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ గారి ఆమరణ నిరాహార దీక్ష వలన ఒక రూపం వచ్చింది. అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని



మరోసారి స్మరించుకుంటూ, ఆనాడు కేసీఆర్ గారు తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని గుర్తుచేస్తూ, ప్రత్యేక రాష్ట్ర ప్రకటన సిద్ధించిన రోజును సంబరంగా నిర్వహించుకోవడం జరుగుతుంది అని తెలిపారు. రాబోయే రోజుల్లో మళ్ళీ భారస ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మనీష్, యశ్వంత్, కోమల్, భాన ు, సాయి, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ

### చలికాలంలో రాజుకుంటున్న ఎన్నికల వేడి
### సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు
### అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో నేటి నుండి ఊపందుకోనున్న ఎన్నికల ప్రచారం




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)** అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో ఒకవైపు చలి తీవ్రత పెరుగుతుండగా మరోవైపు పంచాయతీ ఎన్నికల వేడి రాజుకుంటుంది. మంగళవారం రోజు నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిపోవడంతో పంచాయతీ ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల వివరాలను అబ్దుల్లాపూర్ మెట్ ఎంపీడీవో శ్రీ వాణి ప్రకటించారు. అబ్దుల్లాపూర్ మెట్ లో సర్పంచ్(4)వార్డు సభ్యులు(62), అనాజ్ పూర్ సర్పంచ్(6)వార్డు సభ్యులు(37)బలిజగూడ సర్పంచ్(3)వార్డు సభ్యులు(24), బండ రావిరాల సర్పంచ్(4)వార్డు సభ్యులు(29), బాటసింగారం సర్పంచ్(4)వార్డు సభ్యులు(35), చిన్న రావిరాల సర్పంచ్(2)వార్డు సభ్యులు(16), గండి చెరువు సర్పంచ్(3)వార్డు సభ్యులు(16), గుంతపల్లి సర్పంచ్(2)వార్డు సభ్యులు(14), ఇనాంగూడా సర్పంచ్(3)వార్డు సభ్యులు(21), జాఫర్ గూడా సర్పంచ్(2)వార్డు సభ్యులు(20), కవాడి పల్లి సర్పంచ్(3)వార్డు సభ్యులు(23), లష్కర్ గూడా సర్పంచ్(2)వార్డు సభ్యులు(23), మజీద్ పూర్ సర్పంచ్(3)వార్డు సభ్యులు(30), పిగ్లీపూర్ సర్పంచ్(1)వార్డు సభ్యులు(13)మొత్తంగా అబ్దుల్లాపూర్ మెట్టు మండలంలో 14 గ్రామ పంచాయతీలకు 42 మంది సర్పంచ్ అభ్యర్థులు, 363 మంది వార్డు సభ్యులు ఎన్నికల బరిలో నిలవడం జరిగిందని ఎంపీడీవో శ్రీవాణి తెలిపారు. కాగా బరిలో నిలిచిన పోటీదారులకు ఎన్నికల గుర్తులు కేటాయించడంతో నేటినుండి చలికాలంలో సైతం ఎన్నికల వేడి రాజుకోనుంది.

# తెలంగాణలో రెండవ అత్యధిక ల్యాండ్ బిడ్‌ను ఎకరానికి రూ.151.25 కోట్లు

### - ది కాస్కేడ్స్ నియోపోలిస్ డెవలపర్స్ కైవసం చేసుకున్నారు

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):** జిహెచ్ఆర్ ఇన్‌ఫ్రా, లక్ష్మీ ఇన్‌ఫ్రా, అర్బన్‌బ్లాక్స్ రియాలిటీ డెవలపర్స్ సంయుక్తంగా హైదరాబాద్‌లో తమ రియాలిటీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసుకుంటూ ఉమ్మడిగా నియోపోలిస్ ప్లాట్ 15ను ఎకరానికి రూ. 151.25 కోట్లకు పొందారు. ఈ ప్లాట్ కు రెండు వైపులా 150 అడుగుల రోడ్ ఉంటుంది. ఈ ప్రీమియం బిట్ 4.03 ఎకరాల విస్తీర్ణంలో ఈశాన్య మూలలో ఉంది. ఇటీవల హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండిఏ) నిర్వహించిన ఫేజ్ 3 వేలంలో భాగంగా ఈ బిడ్ జరిగింది. ఇది ఇప్పటివరకు తెలంగాణలో రెండవ అత్యధిక బిడ్, నియోపోలిస్‌లో ఇప్పటివరకు అత్యధిక బిడ్ గా రికార్డు నమోదు చేసింది. తెలంగాణా రాష్ట్రం నమోదు చేసిన ఏకైక అత్యధిక బిడ్, ఈ సంవత్సరం అక్టోబర్‌లో, హైదరాబాద్ నాలెడ్జ్ సిటీలోని రాయదుర్గ్‌లో ఎకరానికి రూ. 177 కోట్లుగా రికార్డులకు ఎక్కింది. ఈ విజయవంతమైన బిడ్, హైదరాబాద్ యొక్క ఫ్యూచరిస్టిక్, అత్యంత నిశితంగా పరిశీలించబడిన వృద్ధి కారిడార్ అయిన నియోపోలిస్‌లో డెవలపర్ల కార్యకలాపాలను మరింత పటిష్టం చేస్తుంది. ఈ సంవత్సరం జూన్‌లో, వారు ది కాస్కేడ్స్ నియోపోలిస్ పేరిట రూ. 3169 కోట్ల విలాసవంతమైన నివాస ప్రాజెక్టును ప్రారంభించినట్లు ప్రకటించారు, ఇది హైదరాబాద్‌లో విలాసవంతమైన జీవనాన్ని పునర్నిర్వచించనుంది. ఐదు 63 అంతస్తుల టవర్లు మరియు 217 మీటర్ల ఎత్తుతో ఉన్న ఈ ప్రాజెక్ట్, సమకాలీన డిజైన్, పర్యావరణ అనుకూల జీవనం మరియు గృహ ఆటోమేషన్ వ్యవస్థల అద్భుతమైన సమ్మేళనంగా, ఒక ప్రతిష్టాత్మక ల్యాండ్‌మార్క్‌గా మారడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్ట్ ప్రారంభించినప్పటి నుండి, ఇది గృహ కొనుగోలుదారులు, ఛానల్ భాగస్వాముల నుండి అపూర్వమైన ఆదరణను పొందింది, వారు హైదరాబాద్‌లో హై రైజ్ లగ్జరీ జీవనానికి తదుపరి చిరునామాగా నియోపోలిస్‌ను గుర్తించారు. బాధ్యతాయుతమైన, ముందుచూపు కలిగిన రియాల్టీ డెవలపర్‌లుగా, నియోపోలిస్‌లో ఈ రెండవ విజయవంతమైన బిడ్‌తో, మేము నియోపోలిస్ కోసం మా లక్ష్యాన్ని మరింత బలోపేతం చేయాలని, ఈ అందమైన నగరానికి మరింత తోడ్పాటు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇది ఖచ్చితంగా వెల్నెస్, పర్యావరణ అనుకూలత, డిజైన్ ఎక్సలెన్స్‌కు ప్రాధాన్యతనిచ్చే రియాల్టీకి సిద్ధంగా ఉంది. మూడు వైపులా ఓపెన్ వ్యూలు కలిగి, ఈశాన్య మూలలో ఉన్న ఈ ల్యాండ్ పార్శిల్, రెండు వైపులా 150 అడుగుల రోడ్, సులభంగా చేరుకునే అవకాశం, అల్ట్రా-అర్బన్ సందర్భం నియోపోలిస్ ప్లాట్ 15 (తాము కొత్తగా సొంతం చేసుకున్న ల్యాండ్ పార్శిల్) ను అరుదైన కాన్వాస్‌గా చేస్తాయి, దానిపై మనం విభిన్నమైన ఉత్పత్తి కాన్ఫిగరేషన్‌లను అన్వేషించవచ్చు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న రియాలిటీ పట్ల మా నిబద్ధతను మరింతగా పెంచుకోవచ్చు. ప్లాట్ 15 కోసం మాస్టర్ ప్లానింగ్, కాన్సెప్ట్ డెవలప్‌మెంట్ ప్రస్తుతం పురోగతిలో ఉంది. డిజైన్ తుది నిర్ణయం మరియు చట్టబద్ధమైన ప్రక్రియల పూర్తయిన తర్వాత ప్రతిపాదిత మిశ్రమ-వినియోగ అభివృద్ధి, కాన్ఫిగరేషన్‌లు మరియు టైమ్‌లైన్ వివరాలు పంచుకోబడతాయి, అని కర్రేష్ రెడ్డి ఎం జిహెచ్ఆర్ ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. లక్ష్మీ నారాయణ జి (లక్ష్మి ఇన్‌ఫ్రాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. శరత్ వి అర్బన్‌బ్లాక్స్ రియాల్టీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు) విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

## ఓల్డ్ బోయినపల్లిలో తెలంగాణ విజయ్ దివస్ వేడుకలు ఘనంగా

### టెలంగాణ విజయ్ దివస్ సందర్భంగా జెండా ఆవిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ ముద్దం పార్టీ కార్యాలయంలో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన మహిళా కార్యకర్తలు





**బోయినపల్లి, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, ఓల్డ్ బోయినపల్లి బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ విజయ్ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఓల్డ్ బోయినపల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చుడో, కెసిఆర్ సచ్చుడో, అనే నినాదంతో నవంబర్ 29న ఉద్యమకారుడు కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కేంద్రంలో ప్రకంపనలు సృష్టించిందని పేర్కొన్నారు. ఆ దీక్షకు తలొగ్గిన కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించడంతో 60 దశాబ్దాల కల నెరవేరిందన్నారు. 10 సంవత్సరాల పాలనలో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలబెట్టిన ఏకైక నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఇర్ఫాన్, హరినాథ్, మక్కాల సత్యనారాయణ, మన్నే ఉదయ్ యాదవ్, లలిత గౌడ్, గడ్డం నర్సింగ్ రావు, బుర్ర యాదగిరి, ఖదీర్ , మట్టి శ్రీనివాస్, బాలరాజ్, చారి, గణేష్, దేవేందర్, రాజు గౌడ్, వెంకటేష్, సుందర్, సాయిలు, అజీమ్, ఇలియాస్, జలీల్ ఖాన్, అరుణ్, చందర్, కుల సంఘాల నాయకులు, దుర్గా, సునంద, స్వరూప గౌడ్, రోజా, దేవి, కమల, అఫీజా, పద్మ, రేణుక, లక్ష్మి, రాజ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ గూడ అభివృద్ధికి ఆల్ఫా గ్రూప్ భారీ విరాళం

### - చెక్కును అందజేసిన ఆల్ఫా గ్రూప్ సీఈవో, షేక్ తయాభ సుల్తానా



**చేవెళ్ల డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** గ్రామీణ ప్రాంతంలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధితోపాటు గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, ఆల్ఫా గ్రూప్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్ కంపెనీ సీఈవో షేక్ తయాభ సుల్తానా పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధిలోని నాగర్ గూడ గ్రామం సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ గడపగడపకు ప్రచారంలో భాగంగా ఆల్ఫా గ్రూప్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్ సీఈవో షేక్ తయాభ సుల్తానా పర్యటించారు.. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో చదువుకున్న నిరుద్యోగ యువతి యువకులకు ఆల్ఫా గ్రూప్ గ్లోబల్ ఇన్స్టిట్యూషన్ కంపెనీలో ఉపాధి కల్పిస్తామని అన్నారు. నాగర్ గూడ గ్రామ అభివృద్ధికి తన వంతు సహాయం అందిస్తానని అన్నారు. అందులో భాగంగానే గ్రామ అభివృద్ధి నిమిత్తం 25 లక్షల రూపాయలు అందిస్తామని ప్రకటించగా, మొదటి విడతగా 5 లక్షల చెక్కును గ్రామ పెద్దలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి బండ స్వరూప మహేందర్ గౌడ్ వార్డ్ అభ్యర్థులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనం స్థలాన్ని పరిశీలిస్తున్న జక్కుల మహేశ్వర్ రెడ్డి

### జిల్లా గ్రంథాలయ సమస్థా చైర్మన్ శ్రీధర్ రెడ్డి



**బోయిన్ పల్లి, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** న్యూ బోయినపల్లి, ఒకటవ వార్డు నేతాజీ నగర్, పంప్ హౌస్ సమీపంలో ప్రతిపాదిత గ్రంథాలయ భవనం నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మంగళవారం జేఎంఆర్, జిల్లా గ్రంథాలయ సమస్థా చైర్మన్ శ్రీధర్ రెడ్డి తో కలిసి పరిశీలించారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి సంబంధించిన ప్రాథమిక వివరాలు, అవసరమైన సదుపాయాలు, స్థల విస్తీర్ణం, భవన ఆకృతి వంటి అంశాలను పరిశీలించిన సందర్భంగా వారు స్థానిక అధికారులతో కూడా చర్చించారు. త్వరలోనే గ్రంథాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. గ్రంథాలయం ద్వారా ప్రాంత ప్రజలు ప్రత్యేకంగా విద్యార్థులు, పోటీ పరీక్షలు రాసేవారు, యువత పాఠన సదుపాయాలను పొందేందుకు ఇది ఎంతో ఉపయోగపడనుందని నేతలు అభిప్రాయపడ్డారు. ఈ పరిశీలన కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ అభివృద్ధి సోనియాగాంధీ కళ

- తుక్కుగూడలో సోనియమ్మ జన్మదిన వేడుకలు
- గ్లోబల్ సమ్మిట్ తో అంతర్జాతీయ పెట్టుబడులు
- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి)** ప్రత్యేక రాష్ట్ర కల, దశాబ్దాల పోరాటాన్ని గుర్తించి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. తుక్కుగూడ కార్యాలయంలో సోనియాగాంధీ 79వ పుట్టినరోజు సందర్భంగా కేఎల్ఆర్ సహా కాంగ్రెస్ నేతలు సంబురాలు నిర్వహించారు. యువతీయువకులు, విద్యార్థులు, ఉద్యమకారుల ఆత్మబలిదానాలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ అగ్రనాయకురాలు సోనియమ్మకు భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తెలంగాణ రైజింగ్– గ్లోబల్ సమ్మిట్ 2025 నిర్వాహణతో ప్రపంచస్థాయి పెట్టుబడులు, సంస్థలు రానున్నాయని కిచ్చెన్న తెలిపారు. తెలంగాణ అభివృద్ధిపై సోనియా, రాహుల్ గాంధీ ప్రత్యేక దృష్టి సారించారని కాంగ్రెస్ నేతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## ఈనెల 12న మున్నూరు కాపు జిల్లా కమిటీ ఎన్నికలు



**శామీర్ పేట్, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి)** ఈ నెల 12న మేడ్చెల్ జిల్లా మున్నూరు కాపు సంఘం జిల్లా ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు, జిల్లాలోని మున్నూరు కాపులు పెద్ద ఎత్తున విజయవంతం చేయాలనీ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుట్టం పురుషోతమ రావు పటేల్ తెలిపారు. మంగళవారం శామీర్ పేట్ ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన ఆయన మాట్లాడారు. జిల్లా మున్నూరు కాపుల కమిటీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాపులందరు విజయవంతం చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ జిల్లా ఎన్నికలు ఈనెల 12న అలియాబాద్ చౌరస్తా లోని శుభం గార్డెన్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఎన్నికల నిర్వహణ ఉంటుందని, ఈ జిల్లా కమిటీ ఎన్నికలలో జిల్లా, రాష్ట్ర మున్నూరు కాపు ప్రముఖులు పాల్గొంటారని పురుషోత్తం తెలిపారు. ఈ జిల్లా కమిటీ ఎన్నికలు విజయవంతం చేసేందుకు జిల్లాలోని రాష్ట్ర పదాధికారులు, జిల్లా ముఖ్య నాయకులు, మండల, గ్రామ శాఖ అధ్యక్షులు కృషి చేయాలనీ కోరారు. ఈ మీడియా సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి, ఇందూరి తిరుపతి పటేల్, కర్ర వెంకన్నా పటేల్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శిపోతాంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్, రాష్ట్ర కార్యనిర్వహన కార్యదర్శులు ఆకుల సత్యనారాయణ పటేల్, గౌనె శ్రీనివాస్ పటేల్, రాష్ట్ర నాయకులువేల్పుల శ్రీనివాస్ పటేల్, జిల్లా గౌరవధ్యక్షుడు మామిండ్ల శ్రీనివాస్, శామీర్ పేట్ మండలం అధ్యక్షులు చాట్ల నర్సింగ్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్.బి.నగర్ నియోజకవర్గం లో ఓటరు జాబితాలో లోపాలపై చర్యలు తీసుకోవాలి



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి)** హయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, బీజేపీ ఎల్.బి.నగర్ అసెంబ్లీ ఇంచార్జ్, మేడ్చల్ రూరల్ జిల్లా సామ రంగారెడ్డి, ఎల్బీనగర్ బీజేపీ కార్పొరేటర్లతో కలిసి ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఓటర్ జాబితాలో ఉన్న అనేక కీలక లోపాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈఆర్ఓ ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకొని వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఓటర్ జాబితాలో గణనీయమైన లోపాలు వెలుగులోకి వచ్చాయని, %శ్రీ%కొన్ని చోట్ల ఒకే ఇంటి చిరునామాపై 50కి పైగా ఓట్లు నమోదు కావడం, అర్హులైన చాలా మంది ఓటర్ల పేర్లు జాబితాలో లేకపోవడం, ఒకే ఇంటి నెంబర్ ఉన్న భార్య భర్త పేర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదవడం, ఓటర్ కార్డులు ఆధార్ లింక్ చేయకపోవడం వల్ల డూప్లికేట్ ఓట్లు కొనసాగడం, మరణించిన వ్యక్తుల పేర్లు ఇప్పటికీ ఓటర్ జాబితాలో ఉండడం, వాటిని తొలగించే ప్రక్రియ సరైన విధంగా జరగకపోవడం, ఈ పరిస్థితులు ప్రజలకు తీవ్రమైన అసౌకర్యాన్ని కలిగించడం మాత్రమే కాదు, ఎన్నికల నిర్వహణలో స్పష్టమైన లోపాలకు దారి తీస్తున్నాయన్నారు. ప్రతి అర్హుడైన ఓటరుకు తన ఓటు హక్కు సక్రమంగా చేరేందుకు ఓటర్ల ఆధార్ వోటర్ కార్డు లింక్ కార్యక్రమాన్ని వేగవంతంగా నిర్వహించాలి, మరణించిన వారి పేర్లను వెంటనే జాబితా నుండి తొలగించాలి. ఓటర్ లిస్ట్‌ను పూర్తిగా పారదర్శకంగా ఖచ్చితంగా తయారు చేయాలి. అందుకే ఈ సమస్యలన్నిటిపై తక్షణ చర్యలు తీసుకొని అవసరమైన సవరణలు వెంటనే చేపట్టాలని బిజెపి నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాగోల్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్, గడ్డిఅన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్ మహేశ్వర్ రెడ్డి, కొత్తపేట్ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్, బీజేపీ ఎల్బీనగర్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోనియా గాంధీ దయతోనే తెలంగాణ

- మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్
- ఘనంగా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**శామీర్ పేట్, డిసెంబర్ 09, (ప్రజాజ్యోతి)** సోనియాగాంధీ దయతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైందని మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ అన్నారు. మంగళవారం మూడుచింతల పల్లి మున్సిపాలిటీలోని వీరారెడ్డి విగ్రహం వద్ద మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బొమ్మలపల్లి నర్సింలు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆకాంక్షను, ఆత్మబలిదానాలను గుర్తించిన సోనియా కాంగ్రెస్‌కు నష్టం జరిగినా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రధానమంత్రిగా రెండుసార్లు అవకాశం వచ్చినా దేశ సమగ్రత కోసం, కాంగ్రెస్ బలోపేతానికి సోనియాగాంధీ ఎనలేని కృషిచేశారని మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేష్ అన్నారు. ప్రత్యేక తెలంగాణ ఇస్తే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసినా తెలంగాణ అమరవీరుల త్యాగాలకు చలించి రాష్ట్రం ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. వేణుగోపాల్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ



శ్రీనివాస్ రెడ్డి, వేణుగోపాలరావు, జైపాల్ రెడ్డి, జగన్నాథం, బసవ రెడ్డి, ఎక్స్ బాల్ నర్సింహా, యాదగిరి, అఖిల్ రెడ్డి, వెంకటేశం, శ్రీనివాస్ రెడ్డి, వైద్యనాథ్, వెంకటరమణారెడ్డి, వీరేశం గుప్తా, మహేష్, నరసింహ, బాలకృష్ణ, గోపి, మహేష్, తునికి వెంకటేష్, శేఖర్, బండి రవి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పాండు, లక్ష్మణ్, నర్సారెడ్డి, తిరిపిగల్ల శ్రీనాథ్, రాజిరెడ్డి, శేఖర్ రెడ్డి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# విజయ్ దివస్ సందర్భంగా అంబేద్కర్ తెలంగాణ తల్లి విగ్రహాలకు పాలాభిషేకం

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన
- మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**మహేశ్వరం, డిసెంబర్ 09, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ జిల్లెలగూడ ప్రాంతంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో "విజయ దివస్" కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడినుంచి పాదయాత్రగా చందన చెరువు సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, పాలాభిషేకం నిర్వహించి గులాబీ రంగు బెలూన్లను గాల్లోకి వదిలారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ "తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర హోదా కోసం కేసీఆర్ గారు చేపట్టిన 11 రోజుల దీక్ష ఫలితంగానే 2009 డిసెంబర్ 9న కేంద్ర హోం మంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ప్రకటన చేశారు. ఆ చారిత్రాత్మక రోజును తెలంగాణ ప్రజలంతా విజయ దివస్‌గా జరుపుకుంటున్నారు" అని పేర్కొన్నారు. "రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను పణంగా పెట్టి 11 రోజుల ఆమరణ నిరాహార దీక్ష చేసిన కేసీఆర్ త్యాగాన్ని కాంగ్రెస్ పీసీసీ అధ్యక్షుడు అవమానించేలా వ్యాఖ్యలు చేయడం విచారకరం. నిజం తెలిసి మాట్లాడాలి. కేంద్ర హోం మంత్రి చిదంబరం గారు కేసీఆర్ గారికి ప్రత్యక్షంగా ఫోన్ చేసి 'దీక్ష విరమించండి, తెలంగాణ రాష్ట్ర ప్రకటన విడుదల చేయబోతున్నాము' అని చెప్పిన తర్వాతినే దీక్ష విరమించారు." అని స్పష్టం చేశారు. అలాగే, "రాష్ట్రాన్ని అస్థిరపరిచే నిర్ణయాలు తీసుకుంటూ, ప్రజలకు ఇచ్చిన హామీలను పక్కదోవ పట్టించేందుకు కాంగ్రెస్ సర్కార్ ప్రయత్నిస్తోంది" అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జన జాగృతి కవిత పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన వ్యాఖ్యలకు వెంటనే క్షమాపణ చెప్పాలి

**-కూకట్ పల్లి లో మూడు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు చేసింది ఏంటి?**
**- లక్షలాది మందికి ఒకే హాస్పిటల్ దానిలో కూడా సరైన సౌకర్యాలు లేవు**
**- ఇందిరనగర్ బస్తీ సంవత్సరాల తరబడి ఎందుకు చెత్తతో ఉంది?**
**- భవిష్యత్తులో మీరు ఎక్కడ పోటీ చేసిన జాగృతి కార్యకర్తలందరూ ఓడిస్తాం**
**- తెలంగాణ జాగృతి నేతలు రూప్ సింగ్, జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారావు పై ధ్వజం**




**కూకట్ పల్లి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జన జాగృతి కవిత ఇటీవల కాలంలో అన్ని జిల్లాలలో సమస్యలపై పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కాగా సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లో గల కూకట్ పల్లి నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తెలుసుకుని అనంతరం విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. తన దృష్టికి వచ్చిన సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే పై ఘాటుగా స్పందించారు. కాగా మంగళవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన జాగృతి కవితపై తీవ్రంగా విమర్శించారు. ఈ నేపథ్యంలోకూకట్ పల్లి తెలంగాణ జాగృతి నేతలు రూప్ సింగ్, జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ వైజంక్షన్ లో గల హోటల్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి నేతలు రూప్ సింగ్ మాట్లాడుతూ తెలంగాణ జన జాగృతి కవితపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన అసభ్య పదజాలాన్ని వెనక్కి తీసుకొని వెంటనే క్షమాపణ చెప్పాలని హెచ్చరించారు. కవిత సొంత అభిప్రాయం గానీ వ్యక్తిగతంగా కానీ ఎవరినీ ఏమీ అనలేదు. కూకట్ పల్లిలో 15 ఏళ్లుగా మాధవరం కృష్ణారావు ఎమ్మెల్యేగా ఉన్నారు, కానీ కూకట్ పల్లి లో ప్రజల పరిస్థితి ఏంటీ? లక్షలాది మందికి ఒకే హాస్పిటల్ ఉంది. దానిలో కూడా సరైన సౌకర్యాలు లేవుని అన్నారు. అక్కడకు వచ్చే ప్రజలు ఇబ్బంది పడ్డారు. దాని మీద జవాబు ఇవ్వాలి కదా? కూకట్ పల్లి పర్యటనలో ప్రజలు చెప్పిన సమస్యలనే చెప్పాము,ప్రభుత్వ స్థలాన్ని మీరు ప్రైవేట్ సంస్థలకు, అది కూడా మీకు సంబంధించిన వ్యక్తులకు లీజు కు ఇచ్చింది నిజం కాదా అని అన్నారు. అది నిజమా కాదా అన్నది చెప్పాల్సిన అవసరముందా? లేదా? కవిత అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా నోటికి వచ్చినట్లు విమర్శిస్తున్నావు, మీ పదజాలం చూసిన తర్వాత మిమ్మల్ని ఏమని పిలవలో అర్థం కావట్లేదు అని అన్నారు. కవిత ని నీవు, నీ భర్త అని మీరు మాట్లాడిన తర్వాత నిన్ను 'రా' అని పిలవాలని ఉంది. వాటర్ వర్క్స్ లో ఉన్న స్కూల్ లో కి మీ పిల్లలను పంపించగలరా? మీరు ద్రోహపూరిత ఆలోచన తోనే టీడీపీ నుంచి బీఆర్ఎస్ కు వచ్చారని, బీఆర్ఎస్ కు వచ్చిన తర్వాత మీకు నచ్చినట్లు ప్రవర్తించారని అన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డితో సాన్నిహిత్యాన్ని నడుపుతున్నారు. పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగినట్లు ఎవరికీ ఏమీ తెలియదనుకుంటే అది మీ భ్రమే అని అన్నారు. కవితమ్మ ఒక్కరే అనుకుంటే తెలంగాణ సమాజం అంతా ఆమెతోనే ఉందని,ఖబడ్దార్ మాధవరం కృష్ణారావు, ఎక్కువ మాట్లాడితే నీ చిట్టా విప్పాల్సి వస్తుంది. నువ్వు చేసిన భూకబ్జాలు, ప్రభుత్వ నిధుల దుర్వినియోగం అన్నింటిని ప్రజల ముందు పెట్టి నీ బాగోతాన్ని బయటపెట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు. నవీన్ ఆచారి, జాగృతి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూమేడ్చల్ జిల్లాలో కవిత దృష్టికి వచ్చిన ప్రజాసమస్యలపైనే స్పందించారు. కవిత చెప్పిన ఏ సమస్యలపైన కూడా ఆయన సమాధానం చెప్పలేదు. హైదరాబాద్ ను కాపాడుతున్నామని ఆయన అంటున్నారు. మరి హైదరాబాద్ లో చెరువులు ఎటు పోయినయ్. వాటిని ఎవరు మింగేశారు? పేదల ఇళ్లను కూల్చుతున్న హైడ్రా... పెద్దల జోలికి ఎందుకు వెళ్లటం లేదని ప్రజలు అడుగుతున్నారు దీనికి మీరు సమాధానం చెప్పాలి. పొద్దునే ప్రెస్ మీట్ పెట్టడంటేనే మనిషి తేడాగా ఉన్నాడని డౌట్ వచ్చింది. ఆయన మాట్లాడే బాష ప్రజాప్రతినిధి మాట్లాడే బాష కానే కాదని అన్నారు. కూకట్ పల్లి లో హాస్పిటల్, స్కూళ్ల పరిస్థితి ఎందుకు అలా ఉంది? ఇందిరనగర్ బస్తీ సంవత్సరాల తరబడి ఎందుకు చెత్తతో ఉంది? ప్రజలకు చెప్పాల్సిన అవసరం వచ్చిందని హెచ్చరించారు.వై జంక్షన్ లో ట్రాఫిక్ సమస్యతో ప్రజలు తీవ్రంగా ఇబ్బంది పడుతుంటే ఎక్కడ ఉంది మీ అభివృద్ధి?సమైక్య పార్టీలో ఉండి వారి బూట్లు మీరు నాకటం కారణంగానే తెలంగాణ కోసం పిల్లలు చనిపోయారు. తెలంగాణ బిడ్డల ప్రతి చావు వెనుక మీరు లేరా? ఎవరు అధికారంలో ఉంటే వారికి తాబేదారులుగా ఉండటమేనా మీ పని అని అన్నారు. మాధవరం కృష్ణారావు ఒళ్లు దగ్గర పెట్టుకోని మాట్లాడాలి. మేము ఉద్యమం నుంచి ఎదిగిన బిడ్డలం. నీలాగా కిరాయి మనుషులం కాదు.శ్రీకాంత్ గౌడ్, జాగృతి అధికార ప్రతినిధి మాట్లాడుతూవ్యక్తిగతంగా వ్యక్తులను టార్గెట్ చేయటం జనం బాట ఉద్దేశం కాదని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావటం కోసం జనం బాట కార్యక్రమం ముందుకు సాగుతుందని అన్నారు. అందులో భాగంగానే కూకట్ పల్లిలో జఠిలమైన సమస్యలను కవిత ప్రస్తావించారని, అక్కడి హాస్పిటల్, స్కూల్, ట్రాఫిక్ సమస్యలను మాట్లాడారు. కూకట్ పల్లిలో భూములు, చెరువులు, కుంటలు కబ్జా చేసింది మీరు కాదా అని అన్నారు. హైడ్రా రంగ ప్రవేశం చేయగానే కాంగ్రెస్ తో లోపాయికారీ ఒప్పందం కుదుర్చుకున్నావ్. గతంలో టీడీపీ కి, టీడీపీ కుటుంబానికి ద్రోహం చేశావ్. నందమూరి హరికృష్ణ కూతురిని కూడా కుట్ర పూరితంగా ఓడించి ఆ కుటుంబానికి కూడా ద్రోహం చేశావ్ అని అన్నారు. ఇవ్వాళ నువ్వు కవితక్క గురించి మాట్లాడే వ్యక్తివి అ- య్యావా? నీ భాష ఏందీ? ఇష్టమున్నట్లుగా మాట్లాడితే తెలంగాణ సమాజం ఊరుకుంటదా? కుక్కలా మొరిగే నీలాంటి వాళ్ల నోళ్లు మూయించిన చరిత్ర జాగృతిదని అన్నారు. గతంలో మల్లన్న అనేటోడు మాట్లాడితే కూడా జాగృతి ప్రతిఘటించింది. కూకట్ పల్లిలో నీ కబ్జా లు, పాపాల చిట్టాను త్వరలో తీసుకొస్తాం. నీ పాపాల చిట్టాతో కూకట్ పల్లిలో ప్రజాదర్బార్ నిర్వహిస్తామని హెచ్చరించారు. అద్దాల కంపెనీలో పనిచేసిన నువ్వు ఇంత కోటీశ్వరుడివి ఎట్ల అయ్యావో ప్రజలకు వివరించాలని అన్నారు. నీ మిత్రుడు గాంధీ కూడా నీ పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని కోరుతున్నాడు. ఓల్డ్ బోయిన్ పల్లి నాలాను కబ్జా చేసి మాధవరం ఎస్టేట్ పేరుతో రియల్ ఎస్టేట్ దందా చేసింది నిజమా? కాదా? వీటిని ఆధారాలతో సహా నిరూపించేందుకు తెలంగాణ జాగృతి సిద్ధంగా ఉందని తెలిపారు. ఎక్కడకు చర్చకు వస్తావో కృష్ణారావు సమాధానం చెప్పాలి. ఫిరోజ్ గూడ శివారు సర్వే నంబర్ 68 లో యాదగిరి గౌడ్ అనే వ్యక్తిని ఆవుల రవీందర్ తో కలిసి బెదిరించలేదా? అతన్ని డబ్బులు డిమాండ్ చేసి ఇవ్వకపోతే 18 గుంటల భూమి ఆక్రమించుకుంది నువ్వు కాదా? పేదలను పట్టి పీడిస్తున్న దుర్మార్గుడివి సూద్దపూసల మాట్లాడితే తెలంగాణ సమాజం గమనించాదా అని అన్నారు.కూకట్ పల్లి లో బిల్డర్లందరి దగ్గర జోలి పట్టి అడుక్కుంటున్నావ్. వాటిలోంచి రేవంత్ రెడ్డి కి కమిషన్లు పంపిస్తున్నావ్. నీ పాత స్నేహితుడైనా రేవంత్ రెడ్డితో అంటకాగుతున్నావ్. అందుకే నువ్వు ఎన్ని దుర్మార్గాలు చేసిన నీ పై చర్యలు తీసుకోవడం లేదని అన్నారు. ఇవ్వాళ బతుకమ్మను విశ్వవ్యాప్తం చేసిన, సమ్మక్క, సారలమ్మ శౌర్యం ఉన్న ఆడబిడ్డతో పెట్టుకున్నావ్. కవిత అనే నిప్పురవ్వతో పెట్టుకున్నావ్. ఆ నిప్పురవ్వ నిన్ను దహించి వేస్తుందని హెచ్చరించారు. గతంలో ఇలాగే ప్రేలాపనలు పేలిన మల్లన్నకు జాగృతి బుద్ది చెప్పిందని, భవిష్యత్ లో నువ్వు ఎక్కడ పోటీ చేసిన సరే జాగృతి కార్యకర్తలం నిన్ను ఓడిస్తామని కరాకండిగా చెప్పారు.

# గొల్లపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**- సర్పంచిగా మరోసారి అవకాశం ఇవ్వండి**
**- బ్యాట్ గుర్తుకే ఓటు వేసి గెలిపించండి**
**- గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లోంక శ్రీనివాస్ గౌడ్**

**చేవెళ్ల డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** గొల్లపల్లి గ్రామాన్ని అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లోంక శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళ వారం గ్రామంలో గడప గడపకు ప్రచారం నిర్వహిస్తూ బ్యాట్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గతంలో గ్రామ అభివృద్ధి కొరకు పాటుపడానని మరోసారి సర్పంచిగా అవకాశం కల్పించి గెలిపించాలన్నారు. గ్రామాభివృద్ధి కొరకు కృషి చేస్తానని గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకొని ప్రజలకు సేవకుడిగా పని చేస్తానన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని బ్యాట్ గుర్తుకే ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు.



# చేవెళ్లలో ఘనంగా విజయ్ దివాస్

**- అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసిన బిఆర్ఎస్ నాయకులు**
**- కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**



**చేవెళ్ల డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో కీలక మలుపు తిరిగిన డిసెంబర్ 9 న 'విజయ్ దివాస్'గా నిర్వహించుకోవడం చాలా సంతోషంగా ఉందని చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ దేశమోల్ల ఆంజనేయులు అన్నారు. విజయ్ దివాస్‌ను పురస్కరించుకుని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ ఆధ్వర్యంలో చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేశమోల్ల ఆంజనేయులు మాట్లాడుతూ...విజయ్ దివస్ చరిత్రలో నిలిచిపోయే రోజని, కేసీఆర్ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షకు తలొగ్గి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించిందన్నారు. 60 సంవత్సరాల తెలంగాణ ఆకాంక్షకు కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష ఒక రూపం తీసుకోచ్చిందని, అంతటి ఘనమైన చారిత్రక ఘట్టాన్ని మరోసారి స్మరించుకుంటున్నామన్నారు. అనంతరం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు శివారెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ గని, మాజీ ఎంపిటిసి సత్యనారాయణ చారి, ఉద్యమకారుడు చందు, వెంకటేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింలు, మాధవరెడ్డి, ఉపేందర్ రెడ్డి, ఎర్రోళ్ల మహేందర్, మండల కార్యదర్శి ఊరడి రాంప్రసాద్, రాములు, చాకలి కృష్ణ, మాణిక్య రెడ్డి, బాలు, మాణిక్యం, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జింకన మైదానంలో అండర్ 14 సెలక్షన్లపై ఆగ్రహం

**.ఎండలో గంటల తరబడి నిలబెట్టిన హెచ్‌సిఏ సెలక్షన్ కమిటీ**
**.రోడ్డుపైనే నిలబెట్టి నిరీక్షింపజేసిన హెచ్‌సిఏ సెలక్షన్ కమిటీపై తల్లిదండ్రుల ఆగ్రహం**



**బోయిన్ పల్లి, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ జింకన మైదానంలో అండం ˉ%-% 14 క్రికెట్ సెలక్షన్లకు వచ్చిన చిన్నారులను మంగళవారం ఉదయం నుంచి కాఠిన్యమైన ఎండలో నిలబెట్టిన ఘటన తల్లిదండ్రుల ఆగ్రహానికి కారణమైంది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సెలక్షన్ సభ్యులు గ్రౌండ్‌లోకి కూడా అనుమతి ంచకుండా రోడ్డుపైనే గంటలపాటు వేచింపజేశారని వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమ బాధలు ఎవరికీ పట్టనట్టుగా యాజమాన్యం వ్యవహరించిందని, కనీసం తాగునీళ్లు, టీ, స్నాక్స్ వంటి మౌలిక సదుపాయాలైనా కల్పించలేదని తల్లిదండ్రులు ప్రశ్నించారు. చిన్నారులు శారీరకంగా అలసిపోయి వణుకుతున్నా సెలక్షన్ కమిటీ ఎలాంటి స్పందన చూపకపోవడం మరింత అభ్యంతరాస్పదమని అన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

**- స్వేచ్ఛాయుత,నిష్పక్షపాత ఎన్నికల కోసం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసు అధికారులు**

**తలకొండపల్లి డిసెంబరు09 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండలంలో సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తలకొండపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని చుక్కాపూర్ తలకొండపల్లి,చంద్రదాన,రాంపూర్ గ్రామాలలో మంగళవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సి.ఐ వి.జానకిరామ్ రెడ్డి మాట్లాడుతూ. .ప్రజల్లో భద్రతా భావాన్ని పెంపొందించడానికి ఒక ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం స్వేచ్చాయుతగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా ఎన్నికలు నిర్వహిస్తామని అన్నారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించిన,గొడవలు సృష్టించాలని ప్రయత్నించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని హెచ్చరించారు.ప్రజలంతా ఎలక్షన్ సమయంలో పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి



చేశారు. ఈ ఫ్లాగ్ మార్చ్ లో తలకొండపల్లి ఎస్.ఐ లు శ్రీకాంత్,శేఖర్,ఆమనగల్ ఎస్.ఐ సీతారాం రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రెడ్డిపల్లి గ్రామ అభివృద్ధి నా లక్ష్యం

**- ఉంగురం గుర్తుకు ఓటువేయండి**

**- గ్రామాన్ని అభివృద్ధి చేసుకుందాం**

**- రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి మోహన్ రెడ్డి**

**మొయినాబాద్: డిసెంబర్ 09(ప్రజా జ్యోతి )** గ్రామ ప్రజలకు కష్టమొస్తే ముందుంటా గ్రామాభివృద్ధికి తోడుంటానని, ప్రజల ఆశీర్వాదంతో రెడ్డిపల్లి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో ఉన్నానని సర్పంచ్ అభ్యర్థి మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఉంగరం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతీ కుటుంబం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. తాగునీరు, నాణ్యమైన వీధిలైట్లు, సిమెంట్ రోడ్లు, స్వచ్ఛ గ్రామ పథకం అమలు, కాలువల మరమ్మత్తులు, చెత్త సేకరణ నిరంతర సేవలు, వృద్ధులు వికలాంగులకు సులభమైన ఫించన్ సేవలు, మహిళా సంఘాల బలోపేతం వంటివి తన ప్రాధాన్యతల జాబితాలో ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# చంద్రధనలో బిజెపి,బిఆర్ఎస్ పార్టీలకు బిగ్ షాక్

**- బిజెపి,బిఆర్ఎస్ పార్టీలు వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు**

**- కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే**



**తలకొండపల్లి డిసెంబరు09 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న పనులను చూసి బిఆర్ఎస్,బిజెపి పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం హర్షణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మంగళవారం కల్వకుర్తి ఎమ్మెల్యే సమక్షంలో తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామానికి చెందిన బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుంచి 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామానికి కావలసిన ఇందిరమ్మ ఇండ్లు,సిసి రోడ్లు,అండర్ డ్రైనేజీ మౌలిక వసతులకు పెద్దపీట వేస్తానని గ్రామస్థులకు హామీ ఇచ్చారు. చంద్రధన గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఉషశ్రీ సంతోష్ కుమార్ ను అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే అన్నారు. అభివృద్ధిని చూసి ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తున్నారని ఆయన అన్నారు. నాయకులు కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసి విజయం సాధించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్నెడ్ల రాజేందర్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ రెడ్డి,నాయకులు చిత్తరంజన్ దాస్,జి.బక్కి వెంకటేష్.సుధాకర్ రెడ్డి,రహీం,ఇస్మాయిల్,చెన్నయ్య,మధు, ప్రవీణ్,వంశీ,చందు,వినోద్,నరేష్,మహేష్,శివుడు యువకులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ ఆఫీసర్ల శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించిన ఆర్డీఓ

**పరిగి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):** పరిగి మండలం రంగాపూర్ గ్రామం రైతు వేదికలో నిర్వహిస్తున్న ప్రిసైడింగ్ ఆఫీసర్ శిక్షణ కార్యక్రమాన్ని ఆర్డీఓ వాసుచంద్ర మంగళవారం పరిశీలించారు. శిక్షణ కేంద్రాన్ని సందర్శనలో భాగంగా రాబోయే ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ ఆఫీసర్లు పాటించవలసిన నిబంధనలు, బాధ్యతలు అలాగే సాంకేతిక విధానాలపై ఏర్పాటు చేసిన తరగతులను వివరంగా పరిశీలించారు.అధికారులు సమగ్రంగా శిక్షణ పొందాలని, ఎన్నికల ప్రక్రియలో ఏ చిన్న లోపం చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించా లన్నారు. శిక్షణా కార్యక్రమం సజావుగా సాగుతోందని పేర్కొంటూ, అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటేశ్వరి, ఎంపిడిఓ హరి ప్రియ రెడ్డి, అలాగే సంబంధిత శాఖల అధికారులు, శిక్షణా బృందం సభ్యులు పాల్గొన్నారు.

11



# కందుకూరు సార్లరావులపల్లి సర్పంచ్ కాంగ్రెస్ కైవసం

**-సార్లరావులపల్లి సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీను నాయక్**



**మహేశ్వరం, డిసెంబర్ 08,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రం సార్లరావులపల్లి సర్పంచ్ కాంగ్రెస్ కైవసం ఏకగ్రీవంగా శ్రీను నాయక్ ఎన్నికయ్యారు. కందుకూరు మండలం సార్లరావులపల్లి తండాలో సర్పంచ్ విస్తావత్ శ్రీను నాయక్ ఏకగ్రీవం కావటం కాంగ్రెస్ పార్టీ సాధించిన తొలివిజయం. ఓటర్లు గ్రామీణులు ఎంతో చైతన్యవంతులు మరో మూడేళ్ల పాటు పల్లెల అభివృద్ధి, కాంగ్రెస్ సర్కార్ తోనే సంక్షేమం అని నమ్మి శ్రీను నాయక్ ను ఏకగ్రీవంగా చేశారు. మీ నమ్మకాన్ని, పార్టీ ఇచ్చిన బాధ్యతను సర్పంచ్ శ్రీను నాయక్ నెరవేర్చుతారు. ఓటర్ మహాశయులకు, సర్పంచ్ శ్రీనుకు శుభాకాంక్షలు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధిస్తామని ఆశిస్తున్నామని అన్నారు

# సోనియాగాంధీ లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదు

**- మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి**



**శామీర్ పేట్, డిసెంబర్ 09,(ప్రజాజ్యోతి)** సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని, ఆమె లేనిదే ప్రత్యేక రాష్ట్రం లేదని మూడుచింతలపల్లి మండలం మాజీ వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం తెలంగాణ ప్రధాత సోనియా గాంధీ 79వ జన్మదిన వేడుకలను కొల్తూరు లో ఘనంగా నిర్వహించారు. సోనియా గాంధీ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ వీరేశం, మాజీ ఎంపిటిసి అనంతరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జైపాల్ రెడ్డి,యాదగిరి, పాండు, నాగి రెడ్డి, నవీన్, బాలకృష్ణ, శివప్ప, బస్వప్ప, గురువయ్య, మల్లేష్, తిరుపతి రెడ్డి నర్సారెడ్డి, వెంకటేష్ శ్రీకాంత్ గౌడ్,కొల్తూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# మహా పడిపూజలో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, దండుగుల యాదగిరి



**బోయిన్‌పల్లి, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయిన్‌పల్లి 119వ డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్‌లో మస్తాన్ నివాసంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజలో కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దండుగుల యాదగిరి, మక్కల సత్యనారాయణ తదితరులు పాల్గొని స్వామి వారి ఆశీర్వాదాలు పొందారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ వేడుకలో స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ గా గెలిపించండి

## -జిన్గూర్తి సర్పంచ్ అభ్యర్థి రఘు కిషోర్



**తాండూరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:-** ఈనెల 11న జరగనున్న పంచాయతీ ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటు వేసి నన్ను గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన రఘు కిషోర్ స్థానిక ఓటర్లను కోరారు. మంగళవారం రోజు నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉత్తమ్ చంద్ పాల్గొని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు యువకులతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరిగి సర్పంచ్ అభ్యర్థి రఘు కిషోర్ కు ఓటు వేయాలని కోరారు. అనంతరం అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి రఘు కిషోర్ ను జిన్ గూర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల అధికారులు కేటాయించిన బ్యాగ్ గుర్తుకు ఓటు వేసి రఘు కిషోర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచిగా గెలిపించండి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పారు. తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామంలోని పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రణాళిక చేసామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు మహిళలు యువకులు ఉన్నారు.

# సర్పంచ్ గా గెలిపించండి సేవకుడిగా పని చేస్తా

**-భారీగా తరలివచ్చిన మహిళలు**

**-నినాదాలతో హోరెత్తిన గ్రామం**

**- ఉంగరం గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించిన**

**-సర్పంచ్ అభ్యర్థి వై ప్రవీణ్ గౌడ్**



**తాండూరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి :-** చెన్గేష్ పూర్ గ్రామ సర్పంచ్ గా తనను గెలిపించాలని గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా మారుసానని సర్పంచ్ అభ్యర్థి వై ప్రవీణ్ గౌడ్ ఓటర్లను స్థానిక ఓటర్లను కోరారు. తాండూరు మండలం చెన్ గేష్ పూర్, కోనాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజు భారీగా తరలివచ్చిన మహిళలు యువకులు గ్రామ పెద్దలతో కలిసి ఉంగరం గుర్తుకు ఓ టు వేయాలని ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో తను సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకు వచ్చానని చెప్పారు. ఎన్నికల అధికారులు తనకు కేటాయించిన ఉంగరం గుర్తు కు మీ అమూల్యమైన ఓటు వేసి తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలిపించడం కోసం ఉంగరం గుర్తు ను మర్చిపోవద్దని చెప్పారు. తనకు ఒక్కసారి అవకాశం కలిపిస్తే గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. కొందరు లేనిపోని మాయమాటలతో పాటుఅనేక ప్రలోబాలకు గురిచేసి ప్రమాదం ఉందని చెప్పారు. గ్రామానికి సరైన న్యాయం చేసే వ్యక్తిగా తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పెద్దలు, మహిళలు, యువకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# బలవంతపు ఏకగ్రీవాలు!

**-ప్రజల్లో గుసగుసలు**

**-ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలను వేలంపాటతో తుంచేస్తున్నారు**

**-ఓటు హక్కును వినియోగించుకోవడం ఇలాగేనా యువతలో ఆందోళన!**

**-రాష్ట్ర ఎన్నికల కమిషన్ ధనవంతులపై దృష్టి పెట్టాలి !**



**తాండూరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి:-** భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం ఐదేళ్లకోసారి జరిగె ఎన్నికలను కొందరు ధనవంతులు వేలంపాటతో పదవులు తగ్గించుకొని ఓటు హక్కును మధ్యలోనే తృణప్రాయంగా తుంచి వేస్తున్నారనే విమర్శలు యువత నుండి వెల్లువెత్తుతున్నాయి. జనరల్ క్యాటగిరిలో రిజర్వ్ అయినా స్థానాలలో ఎన్నికలు జరుగకుండా ఎందుకు ఏకగ్రీవాలు అంటూ ప్రశ్నలు వర్షం కురిపిస్తున్నారు. డబ్బున్న ధనవంతులు లోపకారి ఒప్పందాలతో రూ 10 నుండి 20 లక్షలు అంటూ వేలం పాటలో పదవలు దక్కించుకుంటున్నారు. ఇదంతా కూడా బహిరంగంగా వార్త పత్రికల్లో మీడయాలో ఎన్నో కథనాలు ప్రచురితమైన, ప్రసారాలు చేసిన రాష్ట్ర ఎన్నికల కమిషన్ మాత్రం నోరు మెదకపోవడంతో చదువుకున్న యువత మొదలుకొని పల్లె ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భారత రాజ్యాంగం కల్పించిన మా ఓటును ఇలా కూడా వేలం ఇస్తారా! అని ఒకరినొకరు ప్రశ్నించుకుంటున్నారు. ఇదేంటని గ్రామంలో ఎవరైనా అడ్డుకునే ప్రయత్నం చేస్తే వెలివేతలు, బహిష్కరణలు ప్రతికారాలు చూపిస్తున్నారని గుసగుసలాడుతున్న వినికిడి వినిపిస్తుంది. 18 ఏళ్లకి ఓటు హక్కును కల్పించిన భారత రాజ్యాంగం ఐదేళ్లకోసారి జరిగే ఎన్నికలను అడ్డుకునే హక్కు మీకెవరిచ్చారనే విమర్శలు వెల్లు వెత్తుతున్నాయి. ఇష్టం ఉన్న లేకపోయినా గ్రామంలో బడాబాబులు కూర్చుని అంతర్గత ఒప్పందాలు చేసుకుని నేనే సర్పంచ్ను, నేనే వార్డు మెంబర్ను అంటూ సన్మానాలు సత్కారాలు అందుకుని గ్రామ ప్రజలందరూ ఏకగ్రీవం చేశారంటూ గొప్పలు చెప్పకపోవడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు పల్లె జనాలు. కొందరు యువతులు మాత్రం మాకు ఓటు వచ్చిందనే సంతోషాన్ని కూడా మిగుల్చకుండా మధ్యలోనే తుంచేస్తున్నారని లో లోపల ఆందోళన పడుతున్నారు. పెళ్లి తరువాత పుట్టింటీ నుంచి మెట్టినింటికీ వెళ్లే ఆడపడుచులు అమ్మ వారి ఊరిలో జరిగిన ఎన్నికలలో ఓటు వేశామనే సంతోషం కూడ లేకుండ చేస్తున్నారని కుమిలిపోతు న్నారు. ఇలాంటి ఏకగ్రీవాలు ఎందుకు చేస్తున్నారు..! భారత రాజ్యాంగం 18 ఏళ్ల వయసుకే ఓటు హక్కును కల్పించి ఎన్నికలో వినియోగించుకోవాలనేది నేటి కొత్త తరం యువతకు ఎలా తెలుస్తుందని ప్రశ్నిస్తున్నారు.

# కోలాహాలంగా సాగిన ఎన్నికల ప్రచారం

**-కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలి**

**-మండలాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా**

**తాండూరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి :-** ఈనెల 11న జరిగే స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోలాహా లంగా సాగింది. వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి బుజ్జమ్మకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు ఓటు వేయాలని కోరారు. అనంతరం సభను ఉద్దే శించి ఎమ్మెల్యే మాట్లాడుతూమహిళ శక్తి అంటే ఎలా ఉంటుందో ఫలితాల రోజు నిరూపించాల్సిన సమయం వచ్చిందని చెప్పారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా పాలనలో మహిళలకు మొదటి స్థానం కల్పించిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పారు.సంక్షేమ ఫథకాలలో కూడ మహిళల వాటనే ఎక్కువ ఇచ్చామని చెప్పారు.రెండేళ్ల పాలనలో మహిళల పేరు మీద రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత బస్సు ప్రయాణం ,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ చీరలు, రైతులకు రెండు లక్షలు రుణమాఫీ వంటి అనేక కార్యక్రమాలు చేశామని చెప్పారు. అదేవిదంగా గ్రామాలలో పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంజరిగిందన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ సర్కార్ రాక్షస పాలనా కొనసాగిం దని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉండి రాక్షస పాలన అందించిన బిఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఒక్క పైపు, రెండేళ్ళ ప్రజాపాలన ప్రభుత్వం అందిస్తున్న కాంగ్రెస్ పార్టీ బలప ర్చిన అభ్యర్థి ఒక్కవైపు మీ ముందుకు వస్తున్నా రని చెప్పా రు .పదవుల కోసం పార్టీ మారే వాళ్ళు కావాలా, ప్రజల కోసం పని చేసే బుజ్జమ్మ కావాలా ప్రజలు ఆలోచించండని సూచించారు.రెండేళ్ళ తర్వాత ఓట్ల కోసం ప్రజ ల్లోకి వచ్చే నాయకులకు పెద్దేముల్ ప్రజలు ఓటుతో తగిన విదంగా సమాధానం చెప్పాలని పిలుపుని చ్చారు.గతంలో తాండూ రు ఎమ్మె ల్యేగా కొనసాగి తాండూరు నడి బొడ్డున రాజభవనం కట్టుకున్న మాజీ ఎమ్మెల్యే ప్రజలకు ఎవరికైన ఒక్క ఇల్లయిన కట్టించాడని ప్రశ్నించారు. పదేళ్లు అధికారం ఇస్తే కోట్ పల్లి ప్రాజెక్ట్





కు ఎన్ని నిధులు ఇచ్చింద్రు అనేది చెప్పాలని వేదిక ద్వారా ప్రశ్నించారు. పదేళ్ళ కాలం లో తాండూర్ నుండి హైదరా బాద్ రోడ్డు ఎందుకు చేయాలేద న్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మకండని అధికార పార్టీ అభ్యర్థులను అత్య ధిక మెజారిటీతో గెలిపించా లని కోరారు. ఈ కార్యక్ర మంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దారాసింగ్, పలువురు పార్టీ నాయకులు స్థానిక యువకులు మహిళలు పాల్గొన్నారు.

# ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి రత్నయ్య.

**మోమిన్ పేట డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి)**మండల పరిధిలో గ్రామ సర్పంచ్ అభ్యర్థి జోగురత్నయ్య ప్రచారంలో దూసుకుపోతూ తనదైన శైలిలో ఓటర్లను ఆకర్షించుకుంటున్నారు. తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మండలంలోనే ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతాను. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందే విధంగా చూస్తాను. అలాగే ప్రభుత్వం,ద్వారా అధిక నిధులను తీసుకువచ్చి గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తాను. అందుకు గ్రామ ప్రజలు నాకు మీ అమూల్యమైన ఓటును కత్తెర గుర్తుకు ఓటు వేసి తనను సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించి ఆశీర్వదించాలని కోరుతున్నాను.



# ఓగిపూర్ కు పురుగుల బియ్యం

**-సన్న బియ్యం కోసం వచ్చిన లబ్ధిదారులకు షాక్!**
**-గోదాం ఇన్చార్జి నిర్వాహకంపై అనుమానాలు**
**-సరఫరా ఎలా చేయాలంటూ ఆందోళన చెందుతున్న రేషన్ డీలర్**



**తాండూరు డిసెంబర్ 9 ప్రజా జ్యోతి :-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పేదలకు అందించే సన్న బియ్యంకు బదులుగా నాసిరకం బియ్యం ను గోదాం ఇన్చార్జి ఓగిపూర్ గ్రామానికి పంపించడంతో అక్కడి ఇంచార్జి రేషన్ డీలర్ ఆ బియ్యం చూసి ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైయ్యాడు. రేషన్ కార్డుదారులకు బియ్యం సరఫరా చేయడం కోసం వెళ్లిన రేషన్ డీలర్ గోదాం నుంచి వచ్చిన రేషన్ బియ్యం బస్తాలు ఓపెన్ చేయగానే నాసిరకమైన పురుగులు పడ్డ బియ్యం దర్శనమిచ్చాయి. గతంలోని మిగిలిపోయిన నిల్వ ఉన్న పాడైపోయిన బియ్యమును గోదాం ఇంచార్జి పంపించడంతో ఏమి చేయాలో కూడా తోచని స్థితిలో పడిపోయాడు రేషన్ డీలర్ బస్వారాజ్. బియ్యం కోసం వచ్చిన అక్కడి ప్రజలు రేషన్ దుకాణం ద్వారా వచ్చిన బియ్యం చూసి వెనుతిరిగి పోయారని చెప్పారు. చేసేది లేక రేషన్ దుకాణాన్ని ముసి వేసుకుని రావలసిన పరిస్థితి నెలకొందని చెప్పారు.ప్రభుత్వం అందిస్తున్న సన్నబియానికి బదులుగా పరుగులు పడ్డ బియ్యం పంపీయడంతో ఏమి చేయాలో కూడా తోచని స్థితిలో ఉండిపోవాల్సి వచ్చిందన్నారు. మంగళవారం రోజున తాండూరు మండలం ఓగిపూర్ గ్రామానికి 65 క్వింటల్లా బియ్యం (50 కిలోలవి 130 బస్తాలు)పంపంచారని రేషన్ డీలర్ చెప్పారు. గోదాం నుండి వచ్చిన బియ్యం బస్తాలు మొత్తం కూడ పురుగులు పడి నల్లగా ఉన్న బియ్యమే వచ్చాయని చెప్పారు. వచ్చిన బియ్యం బస్తాలలో ఏవి చూసినా కూడ ఇలాగే ఉన్నాయని రేషన్ డీలర్ చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం కి బదులుగా ఇలా ఎందుకు వచ్చాయని ప్రజలు రేషన్ డీలర్ ను ప్రశ్నించినట్లు చెప్పారు.ఓగిపూర్ గ్రామంలో గల రేషన్ దుకాణం నెంబర్ 4116015 కు పూర్తి స్థాయి రేషన్ డీలర్ లేఖ పోవడం కారంగా బెల్కటూరు రేషన్ డీలర్ కే బస్వారాజ్ కు ఇంచార్జి రేషన్డీలర్ గా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు.





## కొత్తపల్లి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థి జంబుల రజిత ఏకగ్రీవంగా ఎన్నిక



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) డిసెంబర్ 09 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామ క్లస్టర్ ఎన్నికల కేంద్రంలో అధికా రికంగా ఆర్వో యదయ్య ఆధ్వర్యంలో కొత్తపల్లి స్థానిక సర్పంచి జంబుల రజిత,నలుగురు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నిక నియమిత పత్రాలను జారీ చెయ్యగా ఆరుగురు వార్డు సభ్యులు పోటీలో ఉన్నారు.పుర్సంపల్లి ఎస్సీ జనరల్ సర్పంచ్ అభ్యర్థులు నలుగురు పోటీలో ఉండగా రెండవ వార్డ్ అభ్యర్థులు పోటీలో ఉన్నారు.ఏడుగురు వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే లింగన్నపల్లి బిసి.సి ఉమెన్ సర్పంచి అభ్యర్థి,ఎనామిది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అలాగే కొత్తపల్లి తాండ ఎస్ టి ఉమెన్ ఆరుగురు సర్పంచ్ అభ్య ర్థులు పోటీలో ఉండగా నలుగురు వార్డు నెంబర్ అభ్యర్థులు పోటీ పడుతుండ గా నలుగురు వార్డు నెంబర్లను గ్రామస్తులు అభివృద్ధి కోసం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# వికారాబాద్‌లో మొదటి దశ పంచాయతీ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై

**- జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా సమీక్ష**
**- ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో రాజీ పడవద్దని ఉద్బోధ**



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి):** జిల్లాలో జరగబోయే మొదటి దశ పంచాయతీ ఎన్నికల సన్నద్ధతపై జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, జూమ్ ద్వారా పోలీసు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అదనపు బందోబస్తు మోహరించడంతో పాటు, మద్యం–డబ్బు పంపిణీ వంటి అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో నిఘా, వాహన తనిఖీలు, చెక్‌పోస్టుల పనితీరును మరింత బలోపేతం చేయాలని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారంపై కఠినంగా వ్యవహరించాల్సిందిగా ఆమె ఆదేశించారు. పోలింగ్ రోజున ఓటర్లు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓటు వేయాల్సిందిగా భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో రాజీపడవద్దని సూచించారు. సమీక్షలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, డీఎస్పీలు జనయ్య, శ్రీనివాసులు, శ్రీనివాస్ రెడ్డి, సీఐ సరోజా తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా

**- సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థి కావలి నర్సిములు**



**బంట్వారం, డిసెంబర్ 09( ప్రజా జ్యోతి):** బంట్వారం మండల పరిధి లో సల్బత్తాపూర్ గ్రామానికి చెందిన కావలి నర్సిములు సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగాడు, ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తానని గ్రామ ప్ర జలను వేడుకుంటున్నారు. మీ అమూల్యమైన ఓటు ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యా లని కోరారు. ఈ సం ద ర్భంగా ఆయన మాట్లాడ తూ,,,గ్రామంలో మంచినీటి సమ స్య, మోరీలు సీసీ రోడ్లు, వీధి లైట్లు, యూత్ బిల్డింగ్ తదితర,హామీలు నెరవేరుస్తానని అన్నాడు.గతంలో గెలిసిన సర్పంచ్ ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతానని అన్నారు.

## మొదటి విడత పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తిచేయాలి

**- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని**




**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):**ఈ నెల 11న జరగన ున్న 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల తొలి విడత కోసం అని ్న ఏర్పాట్లు పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదిని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, పరి శీలకులతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 3,834 సర్పంచ్, 27,628 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయని, 37,562 పోలింగ్ కేంద్రాలలో 56.19 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున ్నారని తెలిపారు. సర్పంచ్ స్థానాలకు 12,960 మంది, వార్డు సభ్యుల స్థానాలకు 65,455 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని పేర్కొన్నారు. పోలింగ్, లెక్కింపు ప్రక్రియలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ జిల్లాలో 225 సర్పంచ్, 1,912 వార్డు సభ్యుల స్థానాలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తయ్యాయని, మైక్రో అబ్జర్వర్లు నియమించి, పోలింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చి, పోస్టల్ బ్యాలెట్ కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లా ఎస్పి స్నేహ మెహర్ పోలింగ్ కేంద్రాల వద్ద బందోబస్తు, వెబ్‌కాస్టింగ్ ఏర్పాట్లు చేశామని, లెక్కింపు, ఉప సర్పంచ్ ఎన్నికలు సజావుగా జరుగేలా చర్యలు తీ సుకున్నామని చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## జయంతి నగర్‌లో దొంగతనం...

**ఇంటి తాళం విరగదీసి బంగారం నగదు ఎత్తిపోయిన దుండగులు**

**పరిగి, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):** పరిగి పట్టణంలోని హైదరాబాద్ రోడ్డుకు సమీపంలోని జయంతి నగర్ కాలనీలో దొంగతనం జరిగింది. మంగళవారం సాయంత్రం ఇంటికి చేరుకున్న గృహ యజమాని ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో అనుమానం కలిగి లోపలికి వెళ్లి చూసినప్పుడు బీరువాలోని బంగారం తోపాటు నగదు దొంగలించబడినట్లు గమనించారు.ఫిర్యాదుదారుడు ఓజిని మహేందర్ తెలిపిన వివరాల ప్రకారండిసెంబర్ 8 సోమవారం తన అల్లుడు అయ్యప్ప మాల ధరించి శబరిమల ప్రయాణం ప్రారంభించినందున కుటుంబంతో కలిసి చేవెళ్ల మండలం ఖానాపూర్ గ్రామానికి వెళ్లాడు. ఇంటికి తాళం వేసి వెళ్లిన ఆయన మంగళవారం డిసెంబర్ 9 న సాయంత్రం సుమారు ఆరు గంటలకు తిరిగి వచ్చి చూడగా తాళం విర గగొట్టబడి, ఇంటి సామాన్లు చిందరవందరగా పడి ఉన్నాయని గుర్తించారు. బీరువాలో ఉంచిన రెండు బ్రేస్లెట్స్, రెండు చైన్స్, ఒక జత చెవికమ్మలు, రెండు లాకెట్స్, మొత్తం సుమారు 4%–%5 తులాల బంగారం, అలాగే కొంత నగదు కనివి ంచడంతో ఫిర్యాదు చేశారు.సమాచారం అందుకున్న పరిగి సీఐ అలాగే ఎస్ఐ సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఫిర్యాదు మేరకు కేసును నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు





## ఎన్నికల బందోబస్తులో అప్రమత్తతో వ్యవహరించాలి

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**



**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 09(ప్రజా జ్యోతి):** జిల్లాలో డిసెంబర్ 11న జరగనున్న మొదటి దశ ఎన్నికల బందోబస్తు నేపథ్యంలో పోలీస్, హెూం గార్డ్స్ సిబ్బందితో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు. విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం లేకుండా పూర్తి అంకితభావంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు.ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్న ఎస్పీ, ఎంసీసీ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. విధుల్లో ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఉన్నతాధికారులకు సవ నా చారం అందించాలని స్పష్టం చేశారు. నిర్లక్ష్యం, నిబంధనల ఉల్లంఘన లేదా క్రమశిక్ష ణారాహిత్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి. రాములు నాయక్, ఆర్ఐ దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.